
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 10, ఆగస్టు 2025 16 పేజీలు

## బాగా చదివి ప్రయోజకులుగా ఎదగాలి



2వ పేజీలో..

రాఖీ పండుగ అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక.. బాల సదన్ భవన్‌లో రాఖీ పండుగ వేడుకలు : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



# ఆనందంలో అన్నదాత

- రైతులకు రాయితీపై యంత్రాలు
- స్మామ్ పథకం కింద పరికరాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు
- జిల్లాకు 5,765 పరికరాలు మంజూరు
- త్వరలో దరఖాస్తుల స్వీకరణకు షెడ్యూల్ ప్రకటన

2వ పేజీలో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : దేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపద్యంలో వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగంలో వివిధ రకాల యంత్రాలను వినియోగిస్తూ పంటల సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య తగ్గుతూ యంత్రాల సంఖ్య పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత ఏర్పడడంతో రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తి చేసేలా యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. యంత్రాల కొనుగోలు లో కూడా వెనకాడటం లేదు.




# వడివడిగా అడుగులు

2వ పేజీలో..

### ఇప్పట్లో చిక్కుముళ్లు వీడేనా..

- పంద్రాగస్టు నాటికి పరిష్కారమయ్యేనా..
- రికార్డులతో కుస్తీ పడుతున్న అధికారులు..
- సమీపిస్తున్న గడువు .. ఉమ్మడి జిల్లాలో 1,02,776 అర్జీలకు నోటీసులు జారీ
- మిగతా వాటి పరిశీలనపై యంత్రాంగం దృష్టి

ప్రభాతవార్త - భువనగిరి : గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అడుగులు వేసి భూ భారతి చట్టంలో రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అర్జీలు మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగుల వెనక్కు వెళ్లినట్లుగా పరిశీలన జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1168 రెవిన్యూ గ్రామాల్లో ఏప్రిల్-14 నుంచి జూన్ 3వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో 1,02,776 భూ సమస్యల పరిష్కార నిమిత్తం అర్జీలు అందాయి.

# అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక శాఖ మంత్రి భట్టి

**సూర్యాపేట,ఆగస్టు09,ప్రభాతవార్త:** సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనానికి సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. 2023లోనే సూర్యాపేట ఐ డి ఓ సి రూఫ్ టాప్ పై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా ప్రతిరోజు 372 కిలో వాట్ల విద్యుత్ జనరేట్ అవుతున్నదని తెలిపారు.



2వ పేజీలో..

# రైతులకు రాయితీపై యంత్రాలు

## స్మామ్ పథకం కింద పరికరాలు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు

## జిల్లాకు 5,765 పరికరాలు మంజూరు

## త్వరలో దరఖాస్తుల స్వీకరణకు షెడ్యూల్ ప్రకటన

## ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న అన్నదాత

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** దేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపద్యంలో వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగంలో వివిధ రకాల యంత్రాలను వినియోగిస్తూ పంటల సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య తగ్గుతూ యంత్రాల సంఖ్య పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత ఏర్పడడంతో రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తి చేసేలా యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. యంత్రాల కొనుగోలు లో కూడా వెనకాడటం లేదు. కొందరు రైతులు అద్దెకు యంత్రాలను తెచ్చుకొని వ్యవసాయ పనులను అనుకున్న సమయంలో పూర్తి చేసుకుంటున్నారు. ఒకప్పుడు నాగలి, ఎద్దులు, కూలీలతో వ్యవసాయ పనులు చేపట్టిన రైతులు నేడు ఎక్కడ చూసినా యంత్రాలను వినియోగిస్తూ వ్యవసాయ పనులను వేగవంతం చేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతుల సంక్షేమానికి వ్యవసాయ రంగ అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ రాయితీపై యంత్రాలను కూడా అందిస్తున్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సైతం అందజేస్తూ రైతుల అభివృద్ధికి పాటుపడుతున్నారు. గతంలో రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలను అందజేసేవారు. గత ప్రభుత్వము రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వకపోవడంతో సొంత ఖర్చులతో యంత్రాలను కొనుగోలు చేసుకోవడం లేని పక్షంలో అద్దెకు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతుల అభివృద్ధికి సంక్షేమానికై కేంద్ర ప్రభుత్వము సబ్సిడీపై యంత్ర పరికరాలను మంజూరు చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. సన్న, చిన్న కారు రైతులకు వివిధ పరికరాలను అందించేందుకు సన్నద్ధమవుతుంది. కేంద్ర ప్రభుత్వం(సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకానైజేషన్) స్మామ్ పథకము అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ పథకం కింద సన్న చిన్న కారు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వనున్నారు. త్వరలో దరఖాస్తులను స్వీకరించి పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాకు ఈ మేరకు పలు యంత్ర పరికరాలు మంజూరు చేశారు. స్రాబాలర్స్ 58, మైజ్ షెల్లర్ 20 , పవర్ టిల్లర్ 33, బ్రష్ కట్టర్ 50, పవర్ విడర్ 25, బండు ఫార్మర్ 15, కల్టివేటర్ 290, సీడ్ ఫర్టిలైజర్ డ్రిల్ 46, రోటోవేటర్ 195, పవర్ స్ప్రేయర్ 647, బ్యాటరీ స్ప్రేయర్ 4366 యంత్ర పరికరాలు మంజూరయ్యాయి. జిల్లాలో ఎంతోమంది రైతులు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పొందేందుకు ఎదురుచూస్తున్నారు.

వానాకాలం పంటల సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పుడో ఖరారు చేశారు. అందుకు అనుగుణంగానే పంటల సాగు జరుగుతుంది. జిల్లాలో 6.17 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగు చేసేలా ప్రణాళిక ఖరారు చేశారు. వరితోపాటు కంది, పెసర, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలు ఎన్ని ఎకరాలలో సాగు చేస్తారో అధికారులు నిర్ణయించారు. జిల్లాలో 2.81 లక్షల మంది రైతులు వివిధ పంటలు సాగు చేసేందుకు ముందుకొచ్చారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో పంటల సాగు కొనసాగుతుంది. సబ్సిడీపై యంత్ర పరికరాలు ఇవ్వకపోవడంతో సొంత ఖర్చులతో కొనుగోలు చేసుకోవడం రైతులపై భారం పడుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము ముందుకు వచ్చి స్మామ్ పథకం కింద సబ్సిడీపై యంత్ర పరికరాలు ఇచ్చేందుకు నిర్ణయించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టి, సన్న చిన్న కారు రైతులకు 50 శాతం మిగతా వారికి 40 శాతం రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వనున్నారు. ఈ పథకం అమలు చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వము 40!! నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 202526 సంవత్సరానికి గాను వివిధ రకాల యంత్ర పరికరాలు 5765 ఇవ్వనున్నారు. కావలసిన అర్హులైన రైతులు సంబంధిత గ్రామ ఏ ఈ ఓ లకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్ తదితర వివరాలను ఏఈఓ లకు అందజేయాలి. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వము అందజేసే రాయితీ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. త్వరలో షెడ్యూలు ప్రకటించి దరఖాస్తులను స్వీకరించి అర్హులను గుర్తించి వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ వానాకాలం రైతులు అదునులోనే వరి నాట్లు వేశారు. వర్షాలు కురవడంతో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. భూగర్భ నీటిమట్టం పెరిగింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేశారు. దీంతో వానాకాలం వ్యవసాయ పనులు పూర్తి కావచ్చాయి. మరో నాలుగు ఐదు రోజుల్లో నాట్లు వేసే కార్యక్రమం పూర్తి కానున్నట్లు రైతులు పేర్కొన్నారు. వరి కోతల ప్రారంభం నాటికి యంత్ర పరికరాలు సబ్సిడీపై చేతికి వస్తే వ్యవసాయ పనులను మరింత వేగవంతం చేయవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వము సబ్సిడీపై పరికరాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడ్డ రైతులు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి కొత్త పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాలు ఇచ్చేందుకు నిర్ణయించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది. సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించి అందజేస్తుంది. మరెన్నో పథకాలను రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం కూడా తమకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని రైతులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా జిల్లాలో ఈనెల 7 రాత్రి భారీ వర్షం కురిసింది. ఈనెల 8 ఉదయం వరకు జిల్లా వ్యాప్తంగా సరాసరి 53.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. నడిగూడెం మండలంలో అత్యధికంగా 101.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అతి తక్కువగా మేళ్లచెరువు మండలంలో 16.7 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదయింది. దీంతో వానాకాలం వ్యవసాయ పనులు మరింత వేగవంతమయ్యాయి. మరో వారం రోజుల్లో వ్యవసాయ పనులు పూర్తికానున్నాయి.

# పంద్రాగస్టు నాటికి పరిష్కారమయ్యేనా..

## రికార్డులతో కుస్తీ పడుతున్న అధికారులు.. సమీపిస్తున్న గడువు

## ఉమ్మడి జిల్లాలో 1,02,776 రాజ్జీలకు ఇప్పటికే నోటీసులు జారీ

## మిగతా వాటి పరిశీలనపై యంత్రాంగం దృష్టి

## చిక్కుముళ్లు ఇప్పట్లో వీడేనా..

ప్రభాతవార్త - భువనగిరి

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అడుగులు వేసి భూ భారతి చట్టంలో రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన ఆర్జీలు మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగుల వెనక్కు వెళ్లినట్లుగా పరిశీలన జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1168 రెవిన్యూ గ్రామాల్లో ఏప్రిల్-14 నుంచి జూన్ 3వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో 1,02,776 భూ సమస్యల పరిష్కార నిమిత్తం ఆర్జీలు అందాయి.

**పరిశీలన.. నోటీసులు :** సాదా బైనామాలు మినహా మిగిలిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన నిమిత్తం నోటీసులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,05,871 నోటీసులు జారీ చేశారు. అందులో యాదాద్రి జిల్లాలో 15,0 28, సూర్యాపేట జిల్లాలో 47,298, నల్లగొండ జిల్లాలో 43,545 మంది రైతులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇందులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2828 దరఖాస్తులు పరిష్కరించినట్లు అధికారుల ఘనాంకాలు వెల్లడిస్తున్నా యి. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 565, సూర్యాపేట జిల్లాలో 385, నల్లగొండ జిల్లాలో 1878 సమస్యలను పరిష్కారమ య్యాయి. మరో 6884 దరఖాస్తులు పరిష్కార నిమిత్తం ఆన్‌లైన్ చేసినట్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిద్ధంగా ఉన్నాయి.

**గడువులోగా అనుమానమే.. :** మరో వారం రోజుల్లో భూ భారతిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమైనప్పటికీ క్షేత్ర స్థాయిలో అధికారులకు అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. ప్రధానంగా ఉండాల్సిన విస్తీర్ణం కంటే సదరు సర్వే నెంబర్‌లో సెంటు భూమి ఎక్కువ నమోదు అయినా సర్వే నంబర్లల్లో విస్తీర్ణం తగ్గిస్తే తప్పా భూ భారతి సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కారం అయ్యే అవకాశాలు కన్పించడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,02,776 దరఖాస్తులు వస్తే అందులో కేవలం 2828 దరఖాస్తులను మాత్రమే పరిష్కా రించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన లక్ష్యాలను అదిగమించేందుకు జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎక్కడా సాంకేతిక సమస్యలు పొరపాటున తప్పు జరిగితే ఎక్కడా ఉద్యోగాలకు ఎసరు వస్తుందో అన్న కొంత గందరగోళానికి గురౌతున్నారు.

**త్వరగా సమస్యలను పరిష్కరిస్తాం : రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**



వీలైనంత త్వరగా భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవిన్యూ యంత్రాంగం కృషి చేస్తుందని రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తుల అంశం హైకోర్టు పరిధిలో ఉండటంతో ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చిన తర్వాత పరిశీలించడం జరుగుతుందని, ప్రస్తుతం సర్వే నెంబర్లు, పేర్లు తప్పుగా నమోదు అవ్వడం, సర్వే నెంబర్లు సరిగ్గా లేకపోవడం తదితర సమ్యలతో పాటు వారసత్వ పట్టాలకు సంబంధించిన భూములను పరిష్కరించే ప్రయత్నంలో అధికారులు ఉన్నారు. జిల్లాలో 319 రెవిన్యూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి 14485 దరఖాస్తులను స్వీకరించి 1528 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 565 దరఖాస్తులను పరిష్కరించి మరో 1844 దరఖాస్తులను పరిష్కరిం చేందుకు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ సేందుకు సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

# అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక శాఖ మంత్రి భట్టి

సూర్యాపేట,ఆగస్టు09,ప్రభాతవార్త:సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనానికి సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. 2023లోనే సూర్యాపేట ఐ డి ఓ సి రూఫ్ టాప్ పై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా ప్రతిరోజు 372 కిలో వాట్ల విద్యుత్ జనరేట్ అవుతున్నదని తెలిపారు. ఈ విద్యుత్తు ను సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగిస్తున్నామని, కార్యాలయాలకు అవసరమైన విద్యుత్ డిమాండ్ ను తీర్చగలుగుతున్నదని వెల్లడించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సోలారైజషన్ చేయడంలో భాగంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల వారీగా మాట్లాడిన సందర్భంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పందిస్తూ తాము ఐ డి ఓ సి లో ఇదివరకే సోలార్ పవర్ ను వాడుతున్నట్లు తెలియజేశారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇదివరకె సోలార్ సిస్టం అమలు చేస్తున్న జిల్లాలు ఇందుకు సంబంధించి సోలార్ ప్యానల్స్ చిత్రాలను, పూర్తి వివరాలతో సమాచారాన్ని పంపించాలని కోరారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలారైజషన్ కు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయా జిల్లాల వారీగా పూర్తి వివరాలను నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి ఈ నెల 18 లోగా పంపించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలు, అన్ని ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో పంపాలన్నారు. అలాగే ఖాళీ ప్రభుత్వ స్థలాలు వివరాలను సైతం పంపించాలని డిప్యూటీ సి ఎం చెప్పారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలో ఉన్న 6,70,000 ఎకరాల అటవీభూములకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని తయారు చేసి వారంలోగా పంపించాల్సిందిగా ఆదేశించారు. మూడేళ్లలో ఈ భూములన్నింటికీ సోలార్ విద్యుత్తును రెడ్‌కో ఆధ్వర్యంలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల సోలారైజేషన్ కు సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ప్రభుత్వ ప్రాధాన్య పథకాలలో ఒకటిగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వివరాలను పంపించాలని, అలసత్వం ప్రదర్శించవద్దని చెప్పారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అన్ని ఖాళీ భూముల వివరాలు పంపించాలన్నారు. ఉదాహరణకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్స్ కు ఇరువైపులా వాహనాలు వెళ్లే విధంగా స్థలాన్ని వదలడం జరిగిందని, కిలోమీటర్ల మేర స్థలం అందుబాటులో ఉంటుందని, అందువల్ల ఈ స్థలాలలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించి వివరాలను సమర్పించాలని ఆదేశించారు.రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకుగాను వివరాలు పంపాలన్నారు. మండలంలో సుమారు 135 నుండి 140 వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని, వీటన్నిటిపై సర్వే నిర్వహించి పూర్తి సమాచారాన్ని పంపించాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్, రెడ్ కో, సింగరేణి ఎం డి ,వి సి లు, తదితరులు ఈ వీడియో కాన్ఫెరెన్సు కు హాజరయ్యారు.

# బాగా చదివి ప్రయోజకులుగా ఎదగాలి

## బాల సదన్ భవన్ లో రాఖీ పండుగ వేడుకలు.

## రాఖీ పండుగ అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట, ప్రభాతవార్త:** రాఖీ పండుగ అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం బాలభవన్‌లో చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలసదన్ లోని చిన్నారులు కలెక్టర్‌కి రాఖీలు కట్టి, ఆప్యాయత పంచుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు బాగా చదివి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాక్షి ంచారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నా రు. 2 నెలలో నూతన చిల్డ్రన్ హోమ్ పూర్తి అవుతుందని తెలిపారు. కలెక్టర్ చిన్నారులకు డ్రస్ లు, రైన్ కోట్స్, పెన్నులు, లూడో, చెస్, షటిల్ ఆట వస్తువులు మిఠాయిలు, బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాల సంరక్షణ అధికారి రవి, సూపరిటీడెంట్ మంగాతాయమ్మ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 9:*

65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నాగార్జున సాగర్ నియోజకవర్గం అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి చెట్ల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం లో ఎంతో మందిని నాయకులని తయారుచేసి దేశానికి సేవ చేసే అవకాశం యూత్ కాంగ్రెస్ నాయకులకి లభించింది అని తెలిపారు. అలాగే ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం లు ప్రతి గడప కు చేరే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు తెలియజేస్తు పార్టీ ని మరింత బలోపేతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమం లో నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీ హరినాయక్, నియోజకవర్గ



ఉపాధ్యక్షుడు మేకల శ్రీకాంత్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీలు నకిరేకంటి సైదులు, అయితేగోని మధు, వసంత్, మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కొత్త నాగరాజు, బొంగరాల జానయ్య,గుండెబోయిన వేణు గౌడ్, కరెడ్ల నరసింహ, రేపాకుల సాయికుమార్ , సోషల్ మీడియా వారియర్స్ మద్దెల భాను, మధు , షకీల్, రమేష్ నాయక్, ౖ సెల్ అధ్యక్షుడు రంజిత్, వైస్ ప్రెసిడెంట్ నగేష్, సురభినరేందర్ , అజ్జు, తిరుమలగిరి యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంజి , తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శనకు న్యూయార్క్ బౌద్ధాచార్యుని ఆసక్తి

### బౌద్ధ పరిశోధకుడు శివనాగిరెడ్డి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 9** న్యూయార్క్/, అనేక బౌద్ధ వారసత్వ ఆకర్షణలతో పేరుగాంచిన నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని, నాగార్జున కొండను సందర్శించడానికి న్యూయార్క్ లోని మహాయాన బుద్ధ విహార ప్రధానాచార్యుడు ఆసక్తి కనపరిచారని బౌద్ధ పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సిఈఓ, డా. ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. న్యూయార్క్ లోని బౌద్ధాలయాల సందర్శనలో భాగంగా శనివారం నాడు ఆయన నుయార్క్ కెనాల్ వీధిలోని మహాయాన బౌద్ధాలయాన్ని సందర్శించి, తెలుగు నేలపై గల ప్రసిద్ధ బౌద్ధ స్థావరాలను, ప్రత్యేకించి బుద్ధవనం, నాగార్జున కొండలను సందర్శించమని ఆహ్వానించినట్లు చెప్పారు. బుద్ధవనంలో ఆచార్య నాగార్జుని రచనలపై ఒక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పాలనీ, అమెరికాలోని



బౌద్ధాలయాలు, విహారాల ప్రతి నిధులు, కృష్ణ తీరంలో విలసిల్లిన ప్రముఖ బౌద్ధ స్థావరాల వివరాలను తెలుసుకోవడానికి తగిన సమాచారాన్ని అంద జేయమని ఆయన కోరారని శివనాగిరెడ్డి తెలిపారు. తాను త్వరలో బుద్ధవనం అధికారులను కలిసి ఈ విషయంపై చర్చించి, కేవలం దక్షి ణాసియా దేశాల నుంచేకాక యూరోప్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆహార శాస్త్రవేత్త, న్యూయార్క్ యార్క్ తెలుగు లిటరరీ అండ్ కల్చరల్ సొసైటీ ప్రతినిధి, కథా రచయిత, డా.కలశపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారని శివనాగిరెడ్డి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# రైతు ఆత్మహత్య

*ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 8*



కేతేపల్లి గ్రామస్తుడగు దుబ్బాక రామ్ రెడ్డి తండ్రి లేట్ కృష్ణారెడ్డి వయసు 47 సంవత్సరం, కులం: రెడ్డి వృత్తి వ్యవసాయ కూలీ, అను అతను కేతేపల్లి గ్రామంలో రెండు సంవత్సరముల క్రితం నూతన గృహ నిర్మాణం కోసం కొంత అప్పు చేయగా అట్టి అప్పు తీర్చకుండా ఎలాంటి పనులు చేయకుండా తాగుడు బానిసై నాడు. ఇటి విషయంలో మృతిని భార్యతో తరచూ గొడవ జరుగుచున్నది. ఇదే క్రమంలో నిన్నటి రోజు మృతుడు తన భార్యతో ఇట్టి విషయంలో గొడవపడి మధ్యాహ్నం సుమారు 01:30 గంట సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా వైద్యం పొందుతూ ఈరోజు సూర్యాపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు 11,48 గంటలకు చనిపోయినాడు. ఫిర్యాది అగు మృతుని భార్య దుబ్బాక స్వాతి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

# ఆరు క్వింటాళ్ల బెల్లం స్వాధీనం

*చింతపల్లి ఆగస్టు 9ప్రభాత వార్త :*




అక్రమంగా బెల్లం తరలిస్తున్నరన్న సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి ఆరు క్వింటాళ్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్న ఘటన శనివారం మండల పరిధిలో చోటు చేసుకుంది.. ఎస్ఐ ముత్యాల రామూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మాల్ వైపు నుండి మల్లేపల్లి వైపుకు ట్రాలీ ఆటోలో బెల్లం తరలిస్తున్నరన్న సమాచారం మేరకుపోలేపల్లి రాంనగర్ హైవే మీద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఆటోలో ఆరు క్వింటాళ్ల బెల్లం వున్నట్టు గుర్తించి ఆటోను స్వాధీనం చేసుకొని డ్రైవర్ రమావత్ శివకుమార్ పెళ్లి పాకల గ్రామం కొండ మల్లేపల్లి మండలం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ తెలిపారు..అక్రమంగా నల్లబెల్లం, పటిక రవాణాపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.అక్రమ వ్యాపారాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదన్నారు. బెల్లం పట్టిక, గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే పోలీసు వారికి తెలియపరచాలని ఆయన మండల ప్రజలను కోరారు.

# గంజాయి పట్టివేత

### ఇద్దరి పై కేసు నమోదు.

*నాగారం ఆగస్టు 9 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా క్రాస్ రోడ్ వద్ద గంజాయి తరలిస్తున్న ఇద్దరు. వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డి ఎస్ పి ప్రసన్న కుమార్ తెలిపారు.శనివారము సూర్యాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా పోచారం గ్రామం పెద్దకోడపగల్ కు చెందిన పడవాల్ సుధార్ కామారెడ్డి జిల్లా కటేపల్లి గ్రామం పెద్దకొడపగల్ కు చెందిన భర్ధవాల్ శంకర్ లు ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం నుండి నిజామాబాద్ కు తీసుకవెళ్తుండగా నాగారం క్రాస్ రోడ్ వద్ద పోలీస్ లు పట్టుకున్నారు అని తెలిపారు.వారి వద్ద నుండి 9.800 కిలోలు రెండు లక్షల నలభై ఐదు వేల విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిధుల పై కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు. ఈ సమావేశ లో నాగారం సి ఐ నాగేశ్వర రావు ఎస్ ఐ ఐలయ్య హెడ్ కానిస్టేబుల్ వెంకన్న కానిస్టేబుల్ సైదులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ స్వామి పూజా కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 9:*



హాలియా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి పూజా కార్యక్రమం, రాఖీ పౌర్ణమి కార్యక్రమం రామాలయంలో ఘనంగా నిర్వ హించారు. సందర్భంగా ఆలయంలో బలు పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కుక్కడాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, బోడ నారాయణ, సలహాదారులు కొంగరి రమణయ్య, కొంగరి రవీందర్, మరియు శివాలయం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, పద్మశాలి యువజన సంఘం గద్దె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల నాదుకోవడమే తమ ధ్యేయం

*పెద్ద వూర,ఆగస్టు 9 ప్రభాత వార్త*



పేదలను ఆదుకోవడమే తమ ధ్యేయమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసి రెడ్డి పాండు రంగారెడ్డి అన్నారు.శనివారం పర్వే దుల గ్రామానికి చెందిన వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పర్వేదుల మాజీ సర్పంచ్ దండ మధుసూదన్ రెడ్డి పిలుపుమేరకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలకు లంచ్ బ్యాగులను అందజేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ రామకృష్ణ, భిక్షం రెడ్డి,సైదిరెడ్డి,అంజి, రామస్వామి, విష్ణు, మల్లేష్, సైదులు, మహేష్,ఫౌండేషన్ సభ్యులు మరియు మహిళా రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.....

# కట్టంగూర్ లో ఘనంగా జంధ్యాపూర్ణమి

*కట్టంగూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త,*



కట్టంగూర్ మండల కేంద్రంలో గల పద్మశాలికాలనీ నందు శనివారం రోజున జంధ్య పూర్ణిమ ( నూలు పుట్టిన రోజు) సందర్భంగా గాయత్రి హోమం కట్టంగూర్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మచే ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు అందరూ పాల్గొని నూతన జంధ్యా ధారణ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గోశిక అంజన్ కుమార్, గంజి గంగయ్య, దీకొండ వెంకన్న, రాపోలు మల్లయ్య, గంజి వెంకటేశం, శాంతికుమార్, గోషిక ఉమాపతి, శంకరయ్య, నల్ల పండరి, మల్లికార్జున్, వీరయ్య, గోవర్ధన్, పుల్లయ్య, యాదగిరి, మాణిక్యం, అయోధ్య, సతీష్ శివరాం, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో డిజిల్ దొంగల హల్‌చల్

### ఆగిఉన్న లారీలే లక్ష్యంగా దొంగతనాలు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9**




నార్కట్ పల్లి అద్దంకి హైవేలో రాత్రిపూట డిజిల్ దొంగలు హల్చల్ సృష్టిస్తున్నారు.ఆగిఉన్న లారీలనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్నారు. నార్కట్ పల్లి శివారులో ఓ లారీ నుంచి డిజిల్ దొంగిలిస్తుండగా పోలీసులు చూసి స్థానికులకు సమాచారం అందించారు.పోలీసులను చూసి వెహికిల్ వదిలి దొంగలు పారిపోయారు.వాళ్ళు వదిలిన ఇన్నోవా కార్ నుండి సుమారు 1000లిటర్స్ డీజిల్, ఒక సెల్ ఫోన్ లభ్యమయ్యాయని,కేసు నమోదు చేసుకునిదొంగల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# నులిపురుగుల నిర్మూలనతో సంపూర్ణ ఆరోగ్యం



నడిగూడెం, ఆగస్టు 9, (ప్రభాతవార్త): నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 11 ఆగస్టు న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా శనివారం నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈనెల 11న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు అంగన్వాడి సెంటర్లలో ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని అన్నారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవడం వలన మనం ఎప్పుడైనా అపరిశుభ్రమైన ఆహారం తీసుకున్న, చేతులు కడుక్కోకుండా ఆహారం తీసుకున్న, కడుపులో చేరిన నులుపులు బయటకు పోవడం వలన, రక్తహీనత తగ్గి, పోషణ మెరుగు పడుతుంది, తద్వారా మెరుగైన శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో పూర్తిగా ఆరోగ్యంగా ఉండి పాఠశాల కళాశాలలో హాజరు శాతం పెరుగుతుంది చురుకుదనంగా ఉండడం వలన చదువుపై ఏకాగ్రత పెరుగుతుంది అన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను తప్పక పాఠశాలలకు పంపించాలని కోరారు. 1 నుంచి 19 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు ఈ ఆల్బెండజోల్ మాత్ర తప్పక వేసుకోవాలని అన్నారు. 1 నుండి 2 సంవత్సరాల వారికి సగం ఆల్బెండజోల్ మాత్రను నలిపి పరిశుభ్రమైన త్రాగునీటి ద్వారా అందించాలన్నారు. 2 నుండి 3 సంవత్సరాల వయసు వారికి పూర్తి ఆల్బెండజోల్ మాత్రను పొడిచేసి శుభ్రమైన త్రాగునీటి ద్వారా అందించాలని తెలిపారు. 3 సంవత్సరాల పైబడిన వారికి సరిగ్గా నమిలి శుభ్రమైన త్రాగునీరు ద్వారా అందించాలి అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను ఇంటికి ఇవ్వరాదు అన్నారు. ఆల్బెండజను మాత్రను తీసుకొని వారికి ఆగస్టు 18న మాపప్ రౌండ్ లో ఇవ్వబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, కస్తూరిబా బాలికల విద్యా నిలయం ఇన్చార్జ్ విజయ, ఏఎన్ఎం సుజాత, ఉపాధ్యాయునిలు అనిత, మోనిక, ఖనీస్ ఫాతిమా విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు



కోదాడ, జూలై 9, (ప్రభాతవార్త): వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కోసం కళాశాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ కళాశాలలో చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఒకటి రెండు సంవత్సరాలుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కొద్దిమంది అవినీతి ఆరోపణలను తరచుగా చేస్తున్నారు, కానీ దానిని రుజువు చేయుటకు అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోకుండా మరలా మరలా ఆరోపణలు చేయడం వలన కోదాడ పరిసర ప్రాంతాలలోని బాలికల విద్యా వికాసానికి, అభివృద్ధికి అవరోధంగా ఈ ఆరోపణలు నిలుస్తాయని భావిస్తున్నాము. ఎవరినైతే ఈ అవకతవకలకు ,అవినీతికి బాధ్యులుగా భావిస్తున్నారో వారు నిజ నిర్ధారణకు రమ్మని పిలిచినప్పుడు ఆ అవకాశాన్ని ఫిర్యాదిదార్లు ఎందుకు వినియోగించుకోవడం లేదు అనేది ప్రశ్నార్థకం. నిజంగా అవినీతికి, అవకతవకలకు పాల్పడడం, నిబంధనలు పాటించకపోవడం మాత్రమే ఆరోపణలకు కారణాలు అయితే చట్ట ప్రకారం, చట్ట పరిధిలో పరిష్కారాన్ని కనుగొనాలి అలా కాకుండా వ్యక్తిగతంగా వారి కుటుంబాలను అంతం చేసే వరకు వెళ్లడం అనేది అత్యంత నికృష్టమైన చర్య అని భావిస్తున్నానన్నారు. కళాశాల ఛైర్మన్ నీలా సత్యనారాయణ గత రెండు రోజులుగా కుటుంబ సమేతంగా ఈ ఆరోపణలకు సమాధానం చెప్పుటకు , అపోహలను నివృత్తి చేయుటకు తన సమయాన్ని కేటాయిస్తూ ఒక ప్రదేశంలో నిరీక్షి ంచడం అనేది సమస్య కు పరిష్కార మార్గాన్ని సూచిస్తున్నది. ఆరోపణలు చేస్తున్నవారు వారు ఆట్టి అవకాశాన్ని వినియోగించు కోకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు. ఏ దురుద్దేశం లేకపోతే ఆ సమయంలో మధ్యవర్తులను తీసుకొని వెళ్లి ఆరోపణల లోని నిజా నిజాలు తేల్చుకున్నట్లయితే బాగుండేదన్నారు. దయచేసి ఇప్పటినుంచైనా ఆ కళాశాలపై అసంబద్ధమైనటువంటి ఆరోపణలను బహిరంగంగా చేసి తద్వారా ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల బాలికల ఉన్నత విద్యకు భంగం కలగకుండా ఉండేందుకుగాను వారు ప్రయత్నిస్తారని, ప్రయత్నించాలని కోరుకుంటున్నాను అన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



చిలుకూరు ఆగస్టు 9 (ప్రభాతవార్త) చిలుకూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. అక్క చెల్లెలు తమ అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి తమ తమ అనుబంధాన్ని చాటుకున్నారు. దూర ప్రాంతాల్లో ఉంటున్న మహిళ సోదరీమణులు తమ ఊగ్రామాలకు చేరుకొని సోదరులకు రాఖీలు కట్టి అనురాగాన్ని ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ స్వగ్రామంలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. తమ సోదరి మణులు సుఖ సంతోషాలతో ఉండాలని సోదరులు ఆశీర్వదించారు.

# రాఖీ పౌర్ణమి వేడుకలు



మునగాల ఆగస్టు 9 ప్రభాతవార్త అన్నదమ్ముల ఆత్మీయతకు ప్రతికైన రాఖీ పౌర్ణమి వేడుకలను మునగాల మండలంలో ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో సందడి వాతావరణాన్ని నెలకొంది. అన్నదమ్ములకు ఆత్మీయతను చాటుకునే విధంగా రాఖీలు కట్టేందుకు వచ్చిన ఆడపడుచులచే ఇండ్లు ఒక్కసారిగా కలకల్లాడిపోయాయి. అక్కలు చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీలు కడుతూ స్వీట్లు పంపిణీ చేశారు. వారి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. రైతు సోదరులు పంట పొలాల్లో నిమగ్నం కావడంతో రాఖీ వేడుకలు వ్యవసాయ పొలాల వద్దనే జరుపుకున్నారు. రైతులకు పొలాల వద్దనే రాఖీలు కడుతూ ఆత్మీయతను చాటుకున్నారు.

# ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు



అనంతగిరి ఆగష్టు 09 (ప్రభాత వార్త): మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించే బోనాల ఉత్సవాల సందర్భంగా ఓ ప్రకటన ద్వారా మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబసభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీర్వాదాలు అందాలని ఆయన ఆకాంక్షి ంచారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. బోనాల ఉత్సవాల్లో ప్రజలంతా శాంతి భద్రతలకు లోబడి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు భద్రత చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బోనాల ఉత్సవాల్లో ప్రజలతో మమేకమై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ అంతరాయం

అనంతగిరి ఆగష్టు 09 (ప్రభాత వార్త): మండల కేంద్రంతో పాటు కానాపురం గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ అధికారి సీతారాం ప్రకటన ద్వారా తెలిపారు. అనంతగిరి సబ్ స్టేషన్ 11కెవి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో చెట్టుకొమ్మలు తొలగించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9గం నుండి 11గం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన చెప్పారు. మండల కేంద్రంతో పాటు ఖానపురం గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు

## కోదాడ వార్త



# మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి



నడిగూడెం, ఆగస్టు 9, (ప్రభాతవార్త): మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో శనివారము రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అక్క, చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి అనుబంధాన్ని చాటుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ స్వగ్రామాలకు చేరుకుని సోదరులకు రాఖీలు కట్టి అనురాగాన్ని ఆప్యాయతలను పంచుకున్నారు. సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు, కానుకలు అందజేశారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. నడిగూడెం, బృందావనపురం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రామచంద్రపురం తదితర గ్రామాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమ సోదరులు మంచి స్థాయికి ఎదగాలని సోదరీమణులు ఆకాంక్షి ంచారు. సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఆలయాలలో పూజలు చేపట్టిన అనంతరము తీర్థప్రసాదాలను స్వీకరించారు

# రిజర్వేషన్ల అమలుకై నిరసన

నడిగూడెం, ఆగస్టు 9, (ప్రభాతవార్త): రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ఈనెల 11న సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించే కుట్ర మోదీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో మైనార్టీలకు బిసి రిజర్వేషన్లు అమలు చేస్తూ బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లు మైనార్టీలు పొందకూడదని తెలంగాణలో వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్ల అమలుకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వామపక్షాలు కూడా పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 11న తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమంలో బిసి సంఘాల నేతలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అదుపులోకి రాని కలుపుతో ఆందోళన



నడిగూడెం, ఆగస్టు 9, (ప్రభాతవార్త): నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులు ,కూలీల కొరత కారణంగా నాన అవస్థలు పడుతున్నారు. వెద్దే పద్ధతిన వ్యవసాయ పనులు చేశారు. విత్తనాలను చల్లారు. వానాకాలం సీజన్లో కలుపు నివారణ కాక రైతులు దిక్కు తోచనిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండల పరిధిలోని రామాపురం, రత్నవరం, చాకిరాల గ్రామాల్లో ఎన్ని రకాల కలుపు మందులు స్ప్రే చేసిన ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. కలుపు అదుపులోకి రాకపోవడంతో ఆందోళన వివిధ రకాల మందులు స్ప్రే చేస్తున్నప్పటికీ ఫలితం లేకపోగా పెట్టుబడి పెరుగుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ సైంటిస్టులు, అధికారులు పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చి ఆదుకోవాలని రైతులు ,రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం రైతులు బూతుకూరు వెంకటరెడ్డి , మారిశెట్టి నరసింహారావు, ఈద శ్రీనివాస్ రెడ్డి , వెంకటరెడ్డి, సింగారెడ్డి పుల్లారెడ్డి, ఆటూరి వెంకటరెడ్డి , మిండే రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసే పార్టీలకు పుట్టగతులుండవు

**కోదాడ, జులై 9, ప్రభాతవార్త:**

బీసీలను మోసం చేసే పార్టీలకు ఇక పుట్టగతులుండవని తేల్చి చెప్పే సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమీషన్ సభ్యులు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ హెచ్చరించారు. బీసీలు ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయాలను దక్కించుకునేందుకు చేసే బీసీ సామాజిక ఉద్యమానికి అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి తమ చైతన్యాన్ని చాటుకోవాలన్నారు. శనివారం కోదాడలోని పెన్షనర్స్ కార్యాలయంలో "ఆలోచనాపరుల వేదిక" ఆధ్వర్యంలో పి.శివశంకర్ 96వ జన్మదినోత్సవం సందర్భంగా "బీసీల కోసం శివశంకర్" అన్న సెమినార్ లో జూలూరు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలను మోసం చేసే రాజకీయ పార్టీలకు చరమగీతం పాడే చైతన్య ఉద్యమంగా బీసీ ఉద్యమం బలపడుతుందన్నారు. మేలు చేస్తే జై కొడతాం, మోసం చేస్తే తిప్పి కొడతామనే దశకు బీసీ ఉద్యమం పదునెక్కిందని తెలిపారు. ఇది కులపోరాటం కాదని బీసీల ఆత్మగౌరవ పోరాటమని చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు జరిపేదాకా



రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు అడగటం కాకుండా, ఆ తరహాలో కేంద్రంతో పోరాటం కూడా చేయాలన్నారు. 69 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నాకే డిల్లీ నుంచి తమిళనేతలు తిరిగివచ్చారని, తెలంగాణ ప్రభుత్వం కూడా అదేవిధంగా పోరాడాలని కోరారు. బీసీ, ఎంబీసీ, సంచార జాతులకు వాళ్ళ జనాభా దామాషా పద్ధతిలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీ.పి.మండల్ కమిషన్ ను వేసింది జనతాపార్టీ అయితే దాన్ని అమలు చేసింది జనతాదళ్ ప్రధాని వి.పి.సింగ్ అని తెలిపారు. నేరం చేసినవాళ్ళే న్యాయం చేస్తున్నట్లు నటించే పార్టీల అసలు రంగును తెలుసుకుని బీసీ ఉద్యమం అడుగులు వేయవలసి ఉందని తెలియజేశారు. బీసీల కులజాబితా తయారు చేయటానికి, బీసీలకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం రెండు దశాబ్దాలు కేంద్ర మాజీ మంత్రి పి.శివశంకర్ చేసిన కృషిని సోదారహరణంగా వివరించారు. బీసీ పట్టిక తయారు చేయటానికి, బీసీ రిజర్వేషన్ల కోసం 5గురు ముఖ్యమంత్రులతో శివశంకర్ చేసిన పోరాటం అసమాన్యమైనదని పేర్కొన్నారు. ఇంద్ర సహానీ కేసు విషయంలో, మండల్ కమీషన్ అమలుకు అనుకూలంగా వచ్చిన తీర్పులో కూడా శివశంకర్ సలహాలు, సూచనలు ఉన్నాయన్నారు. బీసీల కోసం అలుపెరుగని కృషి చేసిన శివశంకర్ మరో బి.పి.మండల్ అని జూలూరు అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరరావు, రామిశెట్టి రామకృష్ణ, పందిరి నాగిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, పాలేటి రామారావు, ఆవుల రామారావు, పుప్పాల కృష్ణమూర్తి, బడుగుల సైదులు, ఉయ్యాల నరసయ్య, డి.ఎన్.స్వామి, డాక్టర్ బ్రహ్మం, బొల్లు రాంబాబు, హరి కిషన్, కస్తూరి రాములు, ముసి శ్రీనివాస్, బత్తుల ఉపేందర్, మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులను రాజకీయం చేయొద్దు : జూలకంట

**మఠంపల్లి. ఆగస్టు 09 ప్రభాతవార్త:**

ప్రాజెక్టులను రాజకీయం చేయొద్దు జూలకంటి రంగారెడ్డి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు. రాజకీయ ప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. కేంద్రం రాష్ట్రాల మధ్య తగవుపెట్టకుండా బాధ్యతగా వ్యవహరించాలి. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రాజకీయ జోక్యం తగదని సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని భావించాలని హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కొరకు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్



నివేదికను అఖి పక్షాన్ని పిలిచి ప్రజలందరికీ తెలిసేలా నిజానిజాలు వివరించాలని తెలిపారు. బనకచర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటు తేల్చకుండా ఇరు రాష్ట్రాల మధ్య తగువపెట్టేలా వివరించడం సరైంది కాదన్నారు. ప్రాజెక్ట్ లు సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఎస్టిమేషన్లు పెరిగి ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితులను సమాజానికి తెలియజేయాలని బనకచర్ల ప్రాజెక్టు విషయంలో జలవనరుల శాఖ, కేంద్ర ప్రభుత్వం, ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు సాంకేతికంగా, నికరజలాలు, మిగులు జలాలు, తెచ్చిన తర్వాతనే ముందుకు పోవాలని సూచించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని లిఫ్ట్ లన్ని ప్రాజెక్టు అంతర్భాగంలో చూడాలని పూర్తి నిర్వహణ బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఎస్ ఎల్ బి సి టన్నల్ ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతులకు కావాల్సిన యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి వాళ్ళని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, పల్లె వెంకటరెడ్డి, వట్టేపు సైదులు, మండల కార్యదర్శులు మాలోత్ బాలునాయక్, పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, అంజి తదితరులున్నారు.

# రక్షాబంధన్ పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగ.

**తిరుమలాయపాలెం, ఆగస్టు 09(ప్రభాత వార్త)**

రక్షాబంధన్ పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగని తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్ విలన్స్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆడపడుచులు లూథర్ విలన్స్ కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాతహసీల్దార్ లూథర్ విలన్స్!! మాట్లాడుతూ, సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయత అనుబంధం పెంచేది ఈ రాఖీ పండుగ అని అన్నారు. తెలంగాణలో కులమతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ అని



చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ పండుగ ప్రేమానురాగాలకు సూచికగా జరుపుకుంటారని గుర్తు అన్నారు. ఈ పండుగ ద్వారా మానవ సంబంధాల గొప్పతనం గుర్తుకు వస్తుందన్నారు. బంధాలను అతికించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని, దేవుడి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు. అన్నా చేశారు. రాఖీ పండుగ వేడుకలు సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. అన్న అంటే అమ్మలో సగం.. నాన్నలో సగం అని చెబుతూ చెల్లి తన అన్న ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరుకుంటూ రాఖీ కడుతుందని ఆయన పేర్కొన్నారు.

# గంజాయి పట్టివేత

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09 :**

మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామం వద్ద పోలీసులు శనివారం 32కేజీల గంజాయి పట్టుకున్నారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తోగ్గూడెం గ్రామం వద్ద శనివారం ఉదయం ఎస్సై రంజిత్ ఆధ్వర్యంలో వాహనతనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో భద్రాచలం నుంచి వరంగల్‌కు ఆటోలో తరలిస్తున్న 32కేజీల గంజాయిని పట్టుకున్నారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**అనంతగిరి ఆగష్టు 09 ప్రభాత వార్త :**

ఈనెల ఆగస్టు 11 వ తారీకు సోమవారం తలపెట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పుష్పలత ప్రకటన ద్వారా కోరారు. అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3568 మంది పిల్లలకు ఈ మాత్రలు వేయనన్నట్లు తెలిపారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు అరమాత్ర రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు 400 మిల్లీగ్రాముల ఒక మాత్ర పొడి చేసి ద్రావణంతో ఇవ్వాలని, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్ ల మాత్రను నమిలించి మింగించి పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఖాళీ కడుపుతో ఈ మాత్రను ఇవ్వవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క పిల్లలను ముందు రోజే గుర్తించి కార్యక్రమంలో పాలు పొందేటట్లు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మోటకొండూర్ ఆగష్టు 9 ప్రభాతవార్త**



యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేగు రమేష్, ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూమండ్ల మహేష్, కొల్లూరి వేణు, యువజన కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు కాంబోజి పరుశ రాములు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమండ్ల బంగారి పంతంగి ఉదయ్, గజరాజు సురేష్, బాల్ద శ్రీశైలం, బుగ్గ సిద్దులు, జంగవెల్లి రాజశేఖర్, గవ్వల సిద్ధులు, కాంభోజు రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రాజపేటలో రక్షాబంధన్ వేడుకలు

**రాజాపేట ఆగష్టు 9 ప్రభాతవార్త**



రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం నుండే సందడి నెలకొంది. ముందు రోజు రాఖీలను తీసుకున్న సోదరిలు కొనుగోలు చేసి పండుగ రోజు తమ సోదరులకు రాఖీని కట్టి ఆశీర్వదించారు. పౌర్ణమి తిథి మధ్యాహ్నాం వరకు ఉండటం వల్ల మధ్యాహ్నాం వరకే ఈ పండుగ జరుపుకున్నారు. దీంతో మహిళలు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు ఉత్సాహం చూపడంతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. పలువురు ప్రముఖులు రాఖీ ఉన్నమి పండుగ శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**నేలకొండపల్లి, ఆగష్టు 9 ప్రభాతవార్త :**

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం నేలకొండపల్లి నందు మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు కేకును రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని కట్ చేశారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మారుతి కోటి, గొలుసు పవన్, వీరబాబు, మండల కార్యదర్శి గుండు మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన సాయి నవీన్, కైలాసపు గోపి, అనంతు నాగేంద్రబాబు, లాలు, పాషా, సైదా, కొండ ఉపేందర్, బచ్చలకూరి ప్రతాప్, అప్పన్న కార్తీక్, కడియాల నరేష్, కాసాని మహేష్ పాల్గొన్నారు.

# చేనేత కళాకారుల ప్రోత్సాహానికి ప్రభుత్వం ముందుకు రావాలి

*గట్టుప్పల్,9ఆగష్టు,ప్రభాతవార్త:*

ప్రభుత్వం చేనేత కార్మికులకు నిజమైన భరోసా ఇచ్చి, వారిని ప్రోత్సహించాలని, చేనేతల సమస్యలు పరిష్కరించాలని నల్లగొండ జిల్లా చేనేత సహకార సంఘం మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వీరేశం అన్నారు. ఇటీవల నల్లగొండ జిల్లాలో కొండా లక్ష్మణ్‌బాపూజీ అవార్డులు చేనేత కళాకారులు అందుకోవడం అభినందనీయమని, . అవార్డును అందుకున్నవారిలో గట్టుప్పల్ మండలానికి చెందినవారు నలుగురు ఉండటం గర్వంగా ఉందన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండలంలోని చేనేత సహకారసంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న మండల చేనేత కళాకారులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందడంలేదని, అర్హత కలిగినవారికి పథకాలు చేరుకోవడంలేదని, అర్హతలేనివారికి మహబూబ్‌నగర్ ఏడివో విజయకుమార్ సిఫారసులు చేశారని ఆరోపించారు. ఈ



విషయంపై ఇప్పటికే కమీషనర్, ప్రిన్సిపల్, జాయింట్ సెక్రటరీల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. మంత్రిని సైతం కలుస్తామని స్పష్టం చేశారు. పట్టు దారం ధరల పెరుగుదలవల్ల కార్మికులకు గిట్టుబాటు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి చేనేత కార్మికునికి ప్రతి నెల రూ. 2వేలు చెల్లించాలని, స్థిరమైన ఆదాయభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నూలు తిప్పేయంత్రాలు అందించడంతోపాటు క్లస్టర్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గట్టుప్పల్‌లో అనేకమంది ప్రావీణ్యం కలిగినవారు ఉన్నారని, వారిని గుర్తించి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించాలని, పథకాల అమలులో అవినీతిని అరికట్టి, సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




## ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం

*గట్టుప్పల్,9ఆగష్టు,ప్రభాతవార్త:*



సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ సందర్భంగా గట్టుప్పల్ మండల మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ కేవలం ఒక సాంప్రదాయం మాత్రమే కాదని, మన కుటుంబ బంధాలను, మానవ విలువలను బలపరిచే ఆత్మీయపండుగ, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, పరస్పర రక్షణ, మమతాబంధం తరతరాలుగా కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. మండలంలోని అన్నాచెల్లెలందరూ సుఖసంతోషాలతో ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం...శుభాకాంక్షలు తెలిపిన బాబురాంనాయక్

*కొండమల్లేపల్లి,9ఆగష్టు,ప్రభాతవార్త:*



ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యార్థుల రాజకీయపార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ బాబురాంనాయక్ గిరిజనులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈరోజు కేవలం ఉత్సవంకాదు... మన చరిత్ర, సంస్కృతి, భూ హక్కులలు, స్వాభిమానాన్ని గుర్తు చేసుకునేరోజనిశతాబ్దాలుగా కొనసాగుతున్న అన్యాయం, దోపిడీ, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా గళమెత్తే రోజని పేర్కొన్నారు. గిరిజనుల తాతలు, ముత్తాతలు సహజసిద్ధమైన జీవిన విధానంతో అడవులు, పర్వతాలు, వనరులను కాపాడుతూ పర్యావరణాన్ని సంరక్షించగా, వలస పాలన నుండి నేటివరకు భూ సంపద దోపిడీ, అటవీ భూముల కబ్జా, బలవంతపు తరలింపులు కొనసాగుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గిరిజనులు ఎదుర్కొంటున్న అటవీ హక్కుల పత్రాలలేమి, పాఠశాలలు, హాస్టళ్లలో సదుపాయాలలోపం, ఆరోగ్య సేవల గౌర్వాజరు తదితర సమస్యలపై ఆయన ప్రస్తావించారు. అటవీహక్కులచట్టం కఠినంగా అమలు చేయాలని, భూమి హక్కుపత్రాలు అందజేయాలని, గిరిజన సాంప్రదాయాలు, పండుగలకు ప్రత్యేక నిధి ఏర్పాటు, భూ కబ్జాలను రద్దుచేసి అసలైన గిరిజనులకు భూమి అప్పగించాలని, ప్రత్యేక గిరిజన స్వపరిపాల మండళ్లనుఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజనుల గౌరవం, హక్కులు రక్షించడం మాటల్లోకాదు, చట్టాల అమలులో, భూరక్షణ, విద్య, ఆరోగ్య అభివృద్ధిలో ప్రతిఫలించాలని బాబురాంనాయక్ పిలుపునిచ్చారు. వ్యాపారంలో మోసం ఉంటే ఫిర్యాదు చేయండి..

## కాంగ్రెస్‌పార్టీ మత రాజకీయాలను ప్రోత్సహిస్తుంది..



*మర్రిగూడ,9ఆగష్టు,ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం మతపరమైన రిజర్వేషన్‌లకు మద్దతుకు ఆమడదూరం ఉంటుందని, కాంగ్రెస్‌పార్టీమాత్రం మత తత్వ రాజకీయాలను ప్రోత్సహించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారమని బిజెపి ఓబిసిమోర్చా నల్లగొండజిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. శనివారం రోజు మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందని ఆయన విమర్శించారు. 2023ఎలక్షన్‌ముందు కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ వరంగల్‌సభలో బిసి డిక్లరేషన్ ఇస్తామని ప్రకటించారని, అదేవిదంగా కామారెడ్డి బహిరంగ సభలో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డికూడా ప్రకటించారని, వాటిని అమలు చేయకుండా ముస్లింలకు 10శాతం కల్పిస్తూ బిసిలను అణగదొక్కేందుకు ప్రయత్నం కాంగ్రెస్‌ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం ఇవ్వడంలేదని, వదిన ఎం చేస్తుందని, గల్లీ లీడర్ అయిన రేవంత్‌రెడ్డి నరేంద్రమోడీని గద్దె దింపుతామని పలుమార్లు మాట్లాడడం ఆయన స్థాయికితగదని, హాస్యాస్పదంగా ఉన్నదని అన్నారు. మజ్లిస్‌పార్టీ కనుసన్నలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముస్లింల ఓటుకోసం వారికి బిసి రిజర్వేషన్స్ ఇస్తే బిజెపి ఊరుకుకోదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మర్రిగూడ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, సీనియర్ నాయకులు పందుల రాములుగౌడ్, కుక్కల వెంకటేష్, పగిళ్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ-అన్నాచెల్లెళ్ల మమతానురాగాల బంధం



*గట్టుప్పల్,9ఆగష్టు,ప్రభాతవార్త:*

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను శనివారం గ్రామాలలో, పట్టణాలలో ఇళ్లలో ఉత్సాహంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే చెల్లెళ్లు పూలు, పసుపుకుంకుమలతో ఇంటిముంగిట అలంకరించి , అన్న తమ్ముళ్ల చేతికి రాఖీలుకట్టి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అన్నలు, తమ్ముళ్లు అక్క చెల్లెళ్లకు బహుమతులు, నూతనవస్త్రాలు, మిఠాయిలు అందించ సంతోషాన్ని పంచుకున్నారు. ఇంటింటా తీయి మిఠాయిల సువాసనలు, కుటంబసభ్యుల కోలాహలం ఆనందోత్సవాలతో రాఖీ పండుగ జరుపుకున్నారు. పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులు రాఖీలు కట్టి సోదరభావాన్ని వ్యక్త పరిచారు. సోషల్ మీడియాలో రాఖీ ఫోటోలు, శుభాకాంక్షలు, సందేశాలను పంచుకుంటూ యువత సంప్రదాయాలను బంధాలను గుర్తు చేసుకున్నారు. పట్టణాల్లోనే కాకుండా గట్టుప్పల్ మండలంలోని పల్లెల్లో కూడా ఈ పండుగ ప్రత్యేకంగా కనిపించింది. దూరప్రాంతాల్లో పని చేస్తున్న అన్నలు, చెల్లెళ్లు, తమ్ముళ్లు, అక్కలు రాఖీ పండుగరోజు ఇంటికి చేరి పండుగ వేడుకల్లో పాలుపంచుకున్నారు. రాకీ కేవలం ఒక దారం కాదు, అది రక్షణ, ప్రేమ, మమతలతో నిండిన అఖండ బంధం అని పెద్దలు పేర్కొన్నారు.

## వినియోగదారులకు డిటి సూచన

*మర్రిగూడ,9ఆగష్టు,ప్రభాతవార్త:*



వ్యాపారంలో మోసం జరుగుతున్నట్టు వినియోగదారులు భావించినా, గ్రహించినా సదరు వ్యాపారులపైగానీ, వ్యాపార సంస్థలపైగానీ ఫిర్యాదు చేసేందుకు వినియోగదారులు వెనుకాడవద్దని వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మోసం ఏ స్థాయిలోజరిగినా, జరుగుతుందని గ్రహించినా, తూకం పరిమాణం విషయంలో మోసం జరుగుతున్నట్టు భావించినా ఎమ్మార్వోలేదా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. పెట్రోల్ బంక్‌లు, ధర్మకాంట నిర్వాహకులు, ఎలక్ట్రానిక్ త్రాసుతో వ్యాపారం చేసేవాళ్లు వినియోదారులనుంచి ఫిర్యాదులు రాకుండా ఎప్పటికప్పుడు తగినజాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ హెచ్చరించారు. ప్రతి వ్యాపారికి, వ్యాపార సంస్థకు వినియోగదారుడే విఐపి అని వివరించారు.

# ప్రేమానురాగాలతో రాఖీ వేడుకలు

*కొండమల్లేపల్లి,9ఆగష్టు,ప్రభాతవార్త:*

కులమతాలకు అతీతంగా అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో , ప్రేమానురాగాలతో సోదరులకు తమ సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించుకొని ప్రేమానురాగాలతో రాఖీ పండుగ వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. రక్త సంబంధాలతో ఏర్పడే ఈ రాఖీ పండుగ ప్రేమానురాగాలు ఉన్నటువంటి సోదరీలు తమకు ఆపద వస్తే ఆదుకునే సోదరులకు కూడా రాఖీలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. రాఖీ కట్టిన సోదరీలు తమతమ సోదరులు ఎంత విలువైన బహుమతి ఇచ్చారనేది చూడకుండా వారుపంచే ప్రేమను మాత్రమే కోరుకుంటారు. పలువురు



ప్రముఖులు, అధికారులు, రాజకీయ నేతలు ఈ రక్షబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు.




# వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లకై దరఖాస్తుల స్వీకరణ

**వ్యవసాయ యాంత్రీకరణ 20 25**
**రైతు బీమా 20 25 దరఖాస్తుల స్వీకరణ**
**వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ జాన్మియా**

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఆగస్టుం 9** వ్యవసాయ యాంత్రీకరణ 202526లో భాగంగా అందుకు కావలసిన పనిముట్లను సబ్సిడీపై పొందడానికి ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓ కి రైతులు దరఖాస్తు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు, మహమ్మద్ జానిమియా తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, లతో పాటు ఐదు ఎకరాల లోపు గల జనరల్ రైతులకు మరియు మహిళా రైతులకు 50 శాతం, ఇతరులకు 40శాతం సబ్సిడీతో పనిముట్లను అంద జేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న పనిముట్ల వివరాలను ఆయన వెల్లడించారు. బ్యాటరీ, మాన్యువల్, పంపులు, పవర్ స్ప్రేయర్లులు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్లర్లు, డిస్క్ హేరో, కల్టివేటర్, లీఫ్ ప్లవ్, బండ్ ఫార్మర్, పవర్ టిల్లర్, స్ట్రా బేలర్ అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న పనిముట్లను సబ్సిడీపై పొందడానికి రైతులు దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ పనిముట్ల కోసం ఆర్ సి. బుక్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఈనెల 13 లోగా దరఖాస్తులను



ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓ కి అందజేయాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ..రైతు భీమా వానాకాలం 2025.. 2025 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా కొరకు దరఖాస్తులు తీసు కోవడం జరుగుతుంది. 05.06.2025 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి, ఆధార్ కార్డు ప్రకారం 14.08.1966 నుండి 14.08.2007 సంవత్సరాల మధ్య జన్మించి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్క దరఖాస్తు లను స్వయంగా పట్టాదారు (రైతు)వచ్చి దరఖాస్తు చేసు కోవాల్సిందిగా వ్యవసాయ శాఖ తరపున తెలియజేయడం జరుగుతున్నది. గతంలో రైతు బీమా చేయించుకొని నామిని మార్చుకో తలచిన వారు కూడా స్వయంగా వచ్చి తమ దరఖాస్తులు సమర్పించగలరు.రైతుభీమా కొరకు కావలసిన పత్రాలు.రైతు పట్టాదారు పాస్ పుస్తకంభీమా చేయించుకొనే రైతు ఆధార్ కార్డునామినీ ఆధార్ కార్డుగమనిక : భీమా చేయించుకొనే రైతు తప్పనిసరిగా రావాలి.గడువు తేది. 13.08.2025

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

**రక్షాబంధన్.. ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నకిరేకల్. ప్రభాతవార్త .ఆగస్టుం9** రాఖీ పౌర్ణమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీకగా నిలుస్తున్నదన్నారు.. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికీ నిజమైన సార్ధకత లభిస్తుందన్నారు..సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు., తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షి స్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ.. రాఖీ పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు..మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించింది అని అన్నారు. ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని తెలిపారు..

# ఈదులూరులో ఘనంగా కాటమయ్య బోనాలు

*కట్టంగూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త,*

గౌడ కులస్తుల ఆరాధ్య దైవం ఉన్న శ్రీ కంఠ్ల మహేశ్వర స్వామి ఉత్సవాలను మండలంలోని ఈదులూరులో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గత వారం రోజుల నుంచి భక్తులు శివ మాలధారణ చేశారు. రెండు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో శనివారం నాడు ఆలయం వద్దకు గౌడ కులస్తులంత కుటుంబ సమేతంగా వెళ్లి జలబిందెల ద్వారా జలాభిషేకం, గంపలను బోనాలను ఎత్తుకొని తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులతో ఆలయ ప్రాంగణం అంతా కిటకిటలాడింది. ఆదివారం తెల్లవారుజామున కళ్యాణ మహోత్సవం జరుగుతుందని గౌడ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల వెంకన్న గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఈదులూరు మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, పనస యాదయ్య, దేశిని రామకృష్ణ, దండేంపల్లి సత్తయ్య, దండేంపల్లి కృష్ణయ్య, గుడుగుంట్ల రామస్వామి గౌడ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, గుడుగుంట్ల నగేష్, వెంకటయ్య, సైదులు, పోలగోని బిక్షం, గుడుగుంట్ల బుచ్చిరాములు, పెద్ద ఎత్తున గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు ఇళ్లు చేరే.. అన్నదమ్ములు మురిసిపోయే

*చిట్యాల రూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త :*

ఆత్మీయత, అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు బొట్టు పెట్టి, రాఖీలు కట్టారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సుఖ సంతోషాలతో జీవించాలని కోరు కున్నారు. అనంతరం సోదరులు తోబుట్టువుల ఆశీస్సులు తీసుకుని, తమకు తోచిన కట్నకానుకలు అందజేశారు. రక్త సంబంధీ



కులంతా ఒక చోట చేరడంతో ఇళ్లల్లో సందడి వాతావరణం నెలకొంది. తోబుట్టువు లకు రక్షాబంధన్ ఆత్మీయ చిహ్నంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.



# రక్షా బంధన్ రోజు పాపకు రక్షగా పెద్ద మనస్సు చాటుకున్నారు

**నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ టీం**



**నకిరేకల్. ప్రభాతవార్త ఆగస్టుం 9** నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ టీం రక్షా బంధన్ రోజు పాప చికిత్సకు సాయం అందించి పెద్ద మనస్సు చాటుకుంది. జనగాం జిల్లా ఘన్పూర్ మండలం ఇప్పగూడెం చెందిన దీకొండ ప్రభాకర్ అనుషల పాప ప్రణవి (3) ఊపిరితిత్తుల న్యూమోనియా, హార్ట్ బ్లాక్ సమస్యతో బాధ పడుతున్నది. రోజు డయాలసిస్ తో ఎల్బీనగర్ లోని అంకుర హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. అస్సలు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ మిత్రులు శనివారం ఆ హాస్పిటల్ వెళ్లి పాప చికిత్సకు రూ.22,200 సాయం అందించి పెద్ద మనస్సు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్,బట్టిపల్లి వెంకన్న, బొల్లేని నవీన్, బాణోతు రవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహార కార్యక్రమం



**నకిరేకల్. ప్రభాతవార్త. ఆగస్టు.ం 9** నకిరేకల్ నవ్య క్లబ్ సహకారంతో నకిరేకల్ లయన్స్ క్లబ్ నేతృత్వంలో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి లో గల రోగుల అటెండెన్స్ కు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది నకిరేకల్ నవ్య క్లబ్.. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్ రమాదేవి రేపాల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్టిక్ చైర్మన్లు ఎర్ర శంభు లింగారెడ్డి ఎన్ రామ్మోహన్రావు ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి క్లబ్ కార్యదర్శులు సూర్యచంద్రరావు పద్మజ టీ ప్రభాకర్ రావు వరకాంతం నారాయణరెడ్డి ఉప్పల సంతోష్ శివకోటి ఆంజనేయులు బచ్చు పల్లి మునీందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో సామూహిక గాయత్రీ ధార

*చిట్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త,*

మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పద్మశాలి కులస్తులు గాయత్రీ ధారణ మహోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శివాలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో, మంత్రోచ్ఛారణలతో సామూహిక గాయత్రీ ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, చేపూరి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాష్, వలకీర్తి రమేష్, జెల్లా సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, గంజి అంజయ్య, మిర్యాల సత్యనారాయణ, తడక మురళి, గంజి గోవర్ధన్, గంజి యాదగిరి, మిరియాల గోవర్ధన్, గుర్రం బిక్షపతి, కస్తూరి కృష్ణమోహన్, మిరియాల గోపాల్, రచ్చ దామోదర్, సంగిశెట్టి మనోహర్, పిల్లలమర్రి కృష్ణ, సంగిశెట్టి పురుషోత్తం, తాటి సాయి వర్ధన్, సంగిశెట్టి సదానందం, గంజి సత్యనారాయణ, బడుగు శివ, మిరియాల వెంకటేశం, గంజి తులసి, మిరియాల ఆంజనేయులు, సంగిశెట్టి నరసింహ, గందూరి శ్రీనివాస్, సూరేపల్లి సత్యనారాయణ, గంజి గోపాల్, గందూరి రమేష్, వనం దశరథ, మిరియాల అశోక్, పున్న వెంకటేశం, గుజ్జరి యాదగిరి, ఈపూరి ఉపేందర్, తడక కృష్ణ, గుజ్జరి వెంకటేశం, గంజి రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఎకరానికి సాగు నీటిని అందిస్తాం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త,** ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని అయిటి పాముల



గ్రామంలోని చెరువు నుండి దిగువకు నీటిని విడుదల చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఈ నీటి ద్వారా నియోజకవర్గంలోని కొండ కింది గూడెం, బండపాలెం, ఇనుపాముల, కేతేపల్లి, కొర్లపాహడ్, నోముల, నకిరేకల్ లో ఉన్న చెరువులను నింపనున్నట్లు తెలిపారు. ప్రతి చెరువును నింపనున్న నేపథ్యంలో సంబంధిత రైతులు అధికారులకు సహకరించాలని సూచించారు. చెరువు లను నింపడం ద్వారా గ్రౌండ్ వాటర్ పెరగడం జరుగుతుందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ నీళ్ల కనిపించిన గత పాలకులు ఇవి కాళేశ్వరం నీళ్లే అని దబ్బా కొట్టుకునే వాళ్ళు అని, కాళేశ్వరం వారి హయంలోనే కట్టారు, వారి హయాంలోనే కూలిపోయిందని ఎమ్మెల్యే వీరేశం విమర్శించారు. కాళేశ్వరం ద్వారా ఎన్ని టిఎంసిల నీరు ఎత్తిన్నావు...ఎన్ని ఎకరాలకు నీళ్ళు ఇచ్చినావో తెలియజేయాలని సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. 2014 ముందే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కు క్లియరెన్స్ వచ్చిందని, దాన్ని అటు ఇటు మలిచి కాళేశ్వరం అన్నారన్నారు. గత పాలకులు పాలించిన 9 సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అనేక విధ్వంసాలు చేసి., అప్పుల పాలు చేశారని, తప్పితే అభివృద్ధి జరగలేదన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి, కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ సైదులు, ముత్యాల లింగయ్య, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలి

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**నల్గొండ. ప్రభాతవార్త, ఆగస్టు 09** బూత్ స్థాయి నుంచే యువజన కాంగ్రెస్ నుపటిష్టం చేయాలని మాజీ జెడ్పిటిసి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో గుమ్ముల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీకి సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ లో క్రమ శిక్షణగా పనిచేస్తే వారికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అదేవిధంగా పార్టీ పరంగా పదవులు వరిస్తాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని తెలిపారు. యువజన కాంగ్రెస్ లో పనిచేసే కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అప్పుడే నాయకులుగా



ఎదుగుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయడంలో యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు.యువజన కాంగ్రెస్ నల్లగొండ నియోజక వర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహంగీర్ బాబా, యువజన పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నల్లగొండ మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, కంచర్ల ఆనంద్ రెడ్డి, కొప్పు నవీన్ ,పాదం అనిల్,సిద్దార్థ, రంజిత్, అజారుద్దీన్, సురేష్, జానకిరామ్, ముజ్జు, సయ్యద్ జానీ, మహమ్మద్ బిలాల్, దాసరి విజయ్, పరశురాం, అజ్జు, వసీం, వినయ్, హలీం ఖాన్ పాల్గొన్నారు

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*కట్టంగూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త,*



దైవచింతన, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఈదులూరులో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని, కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ మంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున గౌడ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల వెంకన్న గౌడ్ ఎమ్మెల్యే వీరేషాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఈదులూరు మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలు గౌడ్, చెవుగోని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చింత వెంకట నర్సు, తవిటి నాగార్జున, పనస యాదయ్య, దేశిని రామకృష్ణ, దందేంపల్లి సత్తయ్య, దందేంపల్లి కృష్ణయ్య, గుడుగుంట్ల రామస్వామి గౌడ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, గుడుగుంట్ల నగేష్, వెంకటయ్య, సైదులు, పోలగోని బిక్షం, గుడుగుంట్ల బుచ్చిరాములు, పెద్ద ఎత్తున గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

*డిండి, ఆగస్టు 9, ప్రభాతవార్త,*

డిండి మండల కేంద్రంలో గల శ్రీ భక్త మార్కండేయ దేవాలయం వద్ద ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞోప వీతరణం, నూలు పూర్ణిమ గాయత్రీ ధారణ చేసుకున్నారు. ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమ అనంతరం పున్న మార్కండేయ, పున్న శ్రీను, పున్న రమేష్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు శ్రీనివాసశర్మ, గంజి బాలయ్య, గుజ్జరి సత్తయ్య, గుర్రం రాములు, పున్న లింగమయ్య, మునగపాటి శ్రీను, రచ్చ ఈశ్వరయ్య, కర్నాటి శీను,పొట్టబత్తిని దుర్గా ప్రసాద్, డాక్టర్ మధు, కర్నాటి మార్కండేయ, మాకం సైదులు, పులిజాల రమేష్, గుజ్జరి గణేష్, కర్నాటి, కేశవులు, చిలుకూరి బిక్షపతి,బింగి ఆనంద్,గుర్రం రమేష్, పులిజాల శేఖర్, గుర్రం సురేష్, పున్న దినేష్, గుజ్జరి అనిల్, కర్నాటి లవణ్, కర్నాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# ఉద్యమాల్లో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం



**నల్గొండ రూరల్ ఆగస్టు 09, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ నిర్వహించే ఉద్యమాల్లో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ పట్టణంలోని మూడో వార్డు శేషమ్మ గూడెం పరిధిలోని ఎస్టీ కాలనీలో సిపిఎం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో పేదలు, కార్మికుల పక్షాన సిపిఎం సమరశీల పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి రుద్రాక్షి రామచంద్రయ్య, గ్రామ శాఖ సభ్యులు నకిరేకంటి జానయ్య, నకిరేకంటి సైదులు, రుద్రాక్షి జ్యోతిబసు, నకిరేకంటి సత్తయ్య, బూర సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సోదర సోదరీమణుల అనురాగానికి ప్రతీక రాఖీ

ఎమ్మెల్యే వేములకు రాఖీ కట్టిన ఆవుల మాధవి సుందర్ యాదవ్



**చిట్యాల రూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త :** సోదర సోదరీమణుల అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన నల్గొండ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి సుందర్ యాదవ్ శనివారం తన కుటుంబంతో కలిసి వెళ్లి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆయన సతీమణి వేముల పుష్పకు రాఖీ కట్టి, స్వీటు తినిపించి శుభా కాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం లో ఏ దేశంలో లేని పండుగ కేవలం మన భారతదేశంలో జరుపు కోవడం గొప్ప విషయమన్నారు. సోదరులు, సోదరీమణులకు రక్షగా ఉండాలని, మనమంతా ఈ దేశానికి రక్షగా ఉండాలని సూచించారు.

# ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**డిండి, ఆగస్టు 9, ప్రభాతవార్త,** డిండి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర 65వ జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవం సందర్భంగా డిండి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గడ్డమీది సాయి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ సి ఐ, నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభి లాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

*భువనగిరి రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త*

:ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, గిరిజన శాఖ అధికారి నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాల నుంచి అణిచివేతకు గురవుతూ అభివృద్ధికి నోచుకోని గిరిజన ఆదివాసి బతుకుల్లో వెలుగులు నింపినటువంటి అనేకమంది త్యాగమూర్తుల ఫలితమె నేడు ఆదివాసి గిరిజనులు హక్కులను ఆత్మ గౌరవాన్ని అనుభవిస్తున్నారాని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇంకా అభివృద్ధికి నోచుకోలేని గూడాలు ఇప్పటికీ కనీస మోలిక వసతులు గాని, రోడ్లుగాని, పాఠశాలలు లేని పల్లెలు ఉండటం చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య తోనే మన బతుకులు మారతాయని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ




కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు రాజేష్ నాయక్,ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు రాజేష్ నాయక్, మోహన్ బాబు,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, భాస్కర్ నాయక్,చిరంజీవి నాయక్, రాజు నాయక్, హాస్టల్ వార్డెన్ లు, విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరసనలు, దీక్షలు చేస్తే అరెస్టులా

*భువనగిరి రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త*

:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జిల్లా కేంద్రంలో శుక్రవారం శాంతియుతంగా నిరసన, దీక్ష చేస్తుంన్న బీసీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామ్యకమని మాజీ సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్డేబోయినా వెంకటేష్ అన్నారు. బీసీలకు రాజకీయంగా, విద్యా, ఉద్యోగాల్లో సామాజిక న్యాయం కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన నలభై రెండు శాతం రిజర్వేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తూ మతోన్మాద రంగు పులుముతూ నియంతలా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా అన్ని రాజకీయ పార్టీలతో పాటు బిజెపి శాసనసభ్యులు కూడా ఆమోదం తెలిపారని, పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం బిజెపి ద్వంద వైఖరిని ప్రదర్శించడంతో తెలంగాణ ప్రజలను



బిజెపి ప్రభుత్వం అవమానపరుస్తుందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేసి,నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును జిల్లా వ్యాప్తంగా అభ్యుదయవాదులు ,ప్రజాతంత్రవాదులు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 9 ప్రభాతవార్త:*

యువజన కాంగ్రెస్ ఆవిర్భవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సదర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక నాయకునిగా ఎదగాలంటే తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారని అన్నారు. అలాగే ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తార్ల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఒక పార్టీకి అత్యధికంగా యువత ఉన్న అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అని, కరోనా కష్టకాలంలో దేశం మొత్తం మీద అంతో కొంతో సహాయం చేసిన పార్టీ అనుబంధ సంఘాలు ఏదైనా ఉంది అంటే అది యువజన కాంగ్రెస్ పార్టీ అని, అలాగే ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకొని అధికారంలో ఉన్న బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేంద్ర గుప్తా, తాజా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, ఓబీసీ సెల్ చైర్మన్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, పరకాల అంజయ్య గౌడ్, ఎద్దు వెంకన్న, జన్నాయికోడె యుగేందర్, బొంత అంజయ్య, బోడ శీను, రంగ స్వామి, బండ కృష్ణ, కొండపల్లి ముత్యాలు, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి, ఎన్ఎస్యుఐ పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్ గౌడ్, తవిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు

*భువనగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త*

ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, పగిడిపల్లిలో శనివారం జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఐక్యరాజ్యసమితి 1994లో తీర్మానించిన ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా ఆదివాస దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు .జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి టి. నాగి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో ప్రభుత్వ పథకాలు, విద్యా అవకాశాలు , ఉపాధి సదుపాయాల ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో శంకర్ నాయక్, గణేష్ నాయక్, సంతోష్ నాయక్, మోహన్ బాబు రాజు నాయక్, రాజేష్ నాయక్, చిరంజీవి, సురేష్, భాస్కర్ నాయక్ పాల్గొని, గిరిజన సమాజ హక్కులు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, యువతలో విద్య నైపుణ్యాభివృద్ధి అవసరంపై పిలుపునిచ్చారు.మెక్




## బీఆర్ఎస్ మండలాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



*అడ్డగూడూరు, ఆగస్టు 09 ప్రభాతవార్త*

:అడ్డగూడూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, నాయకులు పూలపల్లి జనార్ధన్ రెడ్డి, బాబు మహాజన్, మేకల జగన్, గజ్జెల్లి రవి, గుడేపు పరమేష్, మందుల కిరణ్, గుడెపు నరేష్, పయ్యావుల రమేష్, పోలెలపాక అబ్బులు, అయోధ్య దర్శనాల మహేందర్, మందుల మహేష్, నవీన్ లింగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*రామన్నపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త*



ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ చాంద్ డిమాండ్ చేశారు. ఈనెల 11న వరంగల్లో జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు శనివారం ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, 25వేల రూపాయల పెన్షన్ను అందించాలని, ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. ఈ హామీల సాధన కోసం ఈ నెల 11న వరంగల్లో జరిగే ఆత్మగౌరవ పాదయాత్రను పార్టీలకతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు గంగాపురం యాదయ్య, కూనూరు శ్రీనివాస్, నర్ర అండాలు, నోముల శంకర్, బెడిదె లింగస్వామి, పెండెం రవి, ఎండి లతీఫ్ భాయి, అరిగే బాలయ్య, ఎండి జానీ, నర్ర రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాఖీ వేడుకలు

*భువనగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగనుజిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టిఆశీర్వదించారు. పండుగ





నేపథ్యంలో ఆర్టీసీ అధికారులుప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచేఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నదమ్ములకురాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రాఖీ, ఇతర దుకాణాలుఅమ్మకాలతో రద్దీగా మారాయి, పలు పార్టీలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతో పాటు పలు పట్టణాల్లో పలువురికి రాఖీలు కట్టి వేడుకలునిర్వహించుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటుభువనగిరి ,ఆలేరు ,తుంగతుర్తి, మునుగోడు ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,బీర్ల ఐలయ్య ,మందుల సామెల్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ లకు కుటుంబ సభ్యులతో పాటు ఇతర మహిళా ప్రజాప్రతినిధులు , పార్టీ అనుబంధ సంఘాలకు చెందిన మహిళాలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన నాయకులు

*బీబీనగర్, ఆగస్టు 9 ప్రభాతవార్త*



:భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం బీబీనగర్ మండలంకు చెందిన కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రూపొందించిన పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, దేశం విజయ్ గౌడ్, ఉట్కూరి నాని తదితరులు ఉన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ అవిర్భావ వేడుకలు

*మిర్యాలగూడ, అగస్టు 9 ప్రభాతవార్త*

యూత్ కాంగ్రెస్ 65వ అవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అధ్వర్యంలో రాజీవ్ భవన్ నుండిరౌండ్ వరకు ర్యాలీ చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండా అవిష్కరణ చేసి కేక్ కోసిశుభాకాంక్షలు తెలిపారు. రాహుల్‌ని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ ప్రతినిధుల లక్ష్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చిరుమర్తి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపావత్ హరిప్రసాద్‌నాయక్, యువజనకాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఫర్వేజ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు అరీఫ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నామ అజయ్(పల్లీ) సతీష్, గాల వేణు, వినయ్‌కుమార్, చల్లా



మహేష్, చింతకాయలసురేష్, సల్మాన్, చంటి, నాగరాజు, మునవర్, కరీమ్, మాజీ కౌన్సిలర్లు, ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు. అనంతరంమిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అధ్వర్యంలో స్థానిక ఏరియా అసుపత్రిలో లయన్స్‌క్లబ్ డైమండ్‌శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ సహకారంతోయువజన కాంగ్రెస్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఘనంగా రక్షాబంధన్

### సోదర భావానికి ప్రతీక రాఖీ.

### అడపడుచుల రాకతో సందడిగా మారిన లోగిల్లు

*మిర్యాలగూడ, అగస్టు 9 ప్రభాతవార్త*







అన్నా చెల్లి, అక్కా తమ్ముళ్ల అప్యాయతకు సోదర భావానికి చిహ్నంగా జరుపుకునే రాఖీ పండుగనుశనివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు అనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా తమ సోదరులకు రాఖీలు ధరింప చేసి స్వీట్లు తినిపించి నాకు నీవు రక్ష నీకు నేను రక్షఅంటూ అశీర్వచనాలు అందించారు. చిన్నారులు..యువతులు తమ సోదరులకు సంప్రదాయ పద్ధతిలో వినూత్నరీతిలోఉన్న రాఖీలు ధరింప చేసేందుకు అసక్తి చూపగా, విక్రయ కేంద్రాలు రద్దీగా మారాయి. సోదరిమణుల రాకతో పల్లె పట్నం తేడాలేకుండా ఇండ్ల ముగిల్లన్నీ పండుగ వాతావరణం సంతరించుకున్నాయి. ఏడాదికో సారి జరుపుకునే పండుగకు పెద్ద సంఖ్యలోసొంత ఊళ్లకు రాకపోకలు సాగించే మహిళల సౌకర్యార్థం రద్దీ మార్గాల్లో అర్టీసి ప్రత్యేక బస్సులను నడపింది. అదే విధంగా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని జ్యోతిబాపులే బాలికల గురుకుల పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలసందర్భంగా బిసి విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్‌గౌడ్‌కు విద్యార్థినిలు రాఖీలు కట్టారు. అదే విధంగా బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లుముదిరాజ్ మాట్లాడుతూఅన్నా చెల్లెళ్ల అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబందన్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలోప్రతి ఒక్కరూ బాలికలు, మహిళల పట్ల సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేబోయిన లక్ష్మి, దోనేటిమణి, నక్క నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమకు దరఖాస్తులు చేసుకోవాలి

*మాడుగులపల్లి, ఆగస్టు 09ప్రభాత వార్త*



జూన్ 05,2025 వరకు భూ భారతి నందు భూమి పొంది పాసు బుక్ కలిగి, 18 నుంచి 59సంవత్సరాల వయసు కలిగిన మాడుగులపల్లి, మండల రైతులందరు రైతు భీమాకు, రైతు ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాసుపుస్తకం, నామిని ఆధార్ కార్డు, పాస్ ఫోటో లతో, నేరుగా మండల వ్యవసాయ కార్యాలయ పని దినళాలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివరాం పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అతివేగం ప్రమాదకరం

*త్రిపురారం. ప్రభాతవార్త:*



ట్రాఫిక్ నియంత్రణలు పాటించి ముందు వాహనాలను ఓవర్టేక్ చేయకుండా అతివేగంతో ప్రయాణించకుండా పరిమిత వేగంతో ప్రయాణించి ప్రవదాల బారిన పడకుండా కాపాడుకోవాలని ఎస్సై కై గూ రి నరేష్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మానవుని జీవిత గమ్యంలో ఎన్నో మార్పులు జరుగుతాయని, అన్నిటికీ ప్రధానమైనటువంటి ప్రాణం అయినందున దానికి ప్రమాదం జరగకుండా వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకుండా హెల్మెట్ వాడుతూ ప్రమాదాల బారిన పడ కుండా కాపాడుకోవాలన్నారు. ప్రయాణానికి ముందు నిర్దిష్ట కాలమానం నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ప్రయాణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. మానవ జన్మ ఉన్నతమైనదని దానిని భద్రంగా ఉంచేందుకు సురక్షి తమైన ప్రయాణం చేయాలన్నారు. చీ

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోదరీ, సోదరుల మధ్య రక్షణగా నిలిచే రాఖీ( రక్షాబంధన్) పండుగ వేడుకలను శనివారం మండల కేంద్రంతో పాటు మండలాల్లోని పలు గ్రామాలలో సంప్రదాయపద్ధంగా, ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వయోభేదం, కుల, మతాల కతీతంగా ఆడపడుచులు తమ సోదరులకు రాఖీని కట్టి తమ కు రక్షణగా ఉండాలని కోరుకున్నారు. ఈ పండుగ సందర్భంగా గ్రామాలలో ఆడపడుచుల రాకతో ఆనందోత్సవాల మధ్య పండుగ వాతావరణం నెలకొంది. వ్యవసాయ పనుల్లో తీరికలేని ఈ పరిస్థితుల్లో కూడా సోదరీమణులు తమ సోదరుల కొరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చి రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకుని ఆశీర్వాదం పొందారు. రాఖీ కట్టి తమకు అన్ని విధాలుగా రక్షణగా ఉండాలని ఆడపడుచులు తమ సోదరులు కోరుకునే ఈ వేడుకలు నిర్వహించుకున్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

*భువనగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*







అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగనుజిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టిఆశీర్వదించారు. పండుగ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులుప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచేఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నదమ్ములకురాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రాఖీ, ఇతర దుకాణాలుఅమ్మకాలతో రద్దీగా మారాయి, పలు పార్టీలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతో పాటు పలు పట్టణాల్లో పలువురికి రాఖీలు కట్టి వేడుకలునిర్వహించుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటుభువనగిరి ,ఆలేరు ,తుంగతుర్తి, మునుగోడు ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,బీర్ల ఐలయ్య ,మందుల సామెల్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ లకు కుటుంబ సభ్యులతో పాటు ఇతర మహిళా ప్రజాప్రతినిధులు , పార్టీ అనుబంధ సంఘాలకు చెందిన మహిళాలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ కు రాఖీ కట్టిన మార్కెట్ చైర్మన్

*మోత్కూర్ ఆగస్టు 9 ప్రభాతవార్త*

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతికైన రాఖీ పండుగ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు శనివారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతి కుటుంబంలో అక్కా చెల్లెలు ఉదయం నుండే అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పురవీధుల గుండా జన సందోహంతో రాఖీలు స్వీట్లు అమ్మకాలు విరివిగా జరిగాయి. అత్తవారింటి నుండి వచ్చిన అక్క చెల్లెలు ఇంట్లో ఉండే మహిళలు తమ సోదరి లకు అక్కాచెల్లెల అనుబంధానికి ప్రతీకైన రాఖీ పండుగను సంబరంగా జరుపుకున్నారు.



## ఘనంగా రాఖి జంధ్యాల పండుగ

*మోత్కూర్ ఆగస్టు 9 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మోత్కూర్ పద్మశాలీల ఆధ్వర్యంలో శనివారం రాఖి జంధ్యాల పండుగను శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఘనంగా జరుపుకున్నారు. తమ కుల దైవాలకు ప్రత్యేక పూజలు చేశారు మంత్రోచ్చారణతో కొత్త జంధ్యాల ధరించారు అనంతరం రాఖీలు కట్టుకొని ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ మార్కొండయ్య దేవస్థాన ట్రస్ట్ ఉపాధ్యక్షులు పాసికంటే లక్ష్మీ నరసయ్య ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య మోత్కూర్ మున్సిపాలిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి రాములు పద్మశాలి సంఘం



నాయకులు కొక్కుల సత్యనారాయణ వంగరి రాములు ఎలగందుల సత్యనారాయణ పోచం హరిప్రసాద్ పెండం నరహరి మూషం శ్రీనివాస్ గంజి రాములు పోచం శ్రీనివాస్ చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీల హక్కులు కాపాడాలి - బూటకపు ఎన్‌కౌంటర్లు మానాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త**

మధ్య భారతదేశం అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అడవిబిడ్డలైన ఆదివాసీ హక్కులను కాపాడి ఈ ప్రాంతంలో జరుగుతున్న కూంబింగ్ నిలిపివేసి బూట కపు ఎన్‌కౌంటర్లను ఆపాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. అడవులలో కూంబింగ్ చేస్తూ అమాయకు లైన ఆదివాసీలను ఎన్‌కౌంటర్లు చేయడాన్ని నిరసిస్తూ శనివారం సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ నుండి పట్టణంలో

ని పాత బస్టాండ్ వరకు నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించి ఇందిరా చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ఆదివాసీల



దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి స్వేచ్ఛను కాపాడి వారిపై ఉన్న నిర్బంధాలు ఎత్తివేయాలని కోరారు. మావోయిస్టుల పేరుతో అమాయకులైన పసి పిల్లల నుంచి మహిళల వరకు ప్రతి ఒక్కరిని తప్పుడు సమాచారంతో, నివేదికలతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేసి అడవులను ఆక్రమించుకొని బడా కార్పోరేట్ శక్తులకు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం వాటిని కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుంద న్నారు. దేశ మూలవాసులైన ఆదివాసీలకు మద్దతుగా ప్రతి ఒక్కరు నిలిచి వారి జీవన విధానాన్ని, ప్రకృతిని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి వాసా పుల్లయ్య,టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్,జిల్లా నాయకులు షేక్ రజాక్,కృష్ణన్న పివైఎల్ నాయకులు ఉబ్బపల్లి సైదులు,పిడిఎస్‌యు నాయకులు మాతంగి విజయ్,టివోడబ్ల్యు జిల్లా నాయకురాలు చందనబోయిన లక్ష్మి,సయ్యద్‌రేష్మ, శ్యామల,నాగేంద్ర,సత్తమ్మ,మౌలాంబి,నర్సమ్మ,ఫాతిమ,రంగయ్య,వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అధ్యక్షుల నియామకం

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త**

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజెఏ) పాలకీడు, నేరేడుచర్ల మండలాల కమిటి అధ్యక్షులుగా షేక్ నాగుల్‌మీరా, పాశం లూకాస్‌లను నియమిస్తూ టిజెఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా ప్రెస్‌క్లబ్ కమిటి కార్యాలయంలో నియామక పత్రాలను వారికి అందించారు. సైదా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిజెఏ జర్నలిస్ట్ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. హుజూర్‌నగర్ నియో జకవర్గంలో అన్ని మండలాలకు సంఘం బాధ్యులను నియమించి



యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తున్నామన్నారు. నూతనంగా నియమించ బడిన నాయకత్వం పూర్తి స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసుకొని రాష్ట్ర, జిల్లా కమిటి ఇచ్చిన పిలుపులను అనుసరించి కార్యక్రమాలు చేయాలని కోరారు. నూత నంగా నియమించ బడిన పాలకీడు, నేరేడుచర్ల మండలాల అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, పాశం లూకాస్‌లు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరిం చిన టిజెఏ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు కదిరి వెంకటరమణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్‌కర్, రాజేందర్, స్టేట్ సెక్రటరీ ఎం.ఆర్. అఘోరితోపాటు జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.సైదాకు ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ ఆదేశాలకనుగుణంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించు కొని పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజెఏ జిల్లా కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్,జిల్లా కమిటి సభ్యులు కొల్లోజు నాగేంద్రచారి,బయ్యారపు రవీంద్ర,మేళ్లచెరువు మండల అధ్యక్షులు కొమ్ము మహేష్‌లు ఉన్నారు.

## ఆప్యాయతలతో, అనుబంధాలతో రాఖీ పండుగ

**మేళ్లచెరువు ఆగస్ట్ 9 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాలలో, పరిశ్రమల కాలనీలలో శనివారం రాఖీ పూర్ణిమ సందర్భంగా ఆప్యాయతతో, అనుబంధాలతో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు మాట్లాడుతూ చాలా పవిత్రమైన



భారత సాంప్రదాయంలో సోదరికి అన్ని విధాలుగా రక్షణగా ఉండాలని సోదరుడు భావిస్తాడని, సోదరుడు ప్రతి నిత్యం క్షేమంగా ఉండాలని సోదరి కోరుకుం టుందని అన్నారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల



ఆప్యాయతలతో, అనుబంధాలతో కలకాలం శోభాయామానమై వర్ధిల్లాలని మంగళ శాసనములు చేశారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది అన్నా చెల్లెళ్లు, అక్క తమ్ముళ్లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరునికి పుష్పార్చన

**మేళ్లచెరువు ఆగస్ట్ 9 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శనివారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా శ్రవణం నక్షత్రం సందర్భంగా, జంధ్యాల పూర్ణిమ సందర్భంగా పుష్పాలతో సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హోమములు, శ్రీయాగములు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, దైవనామ



స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం



ప్రసాదాచార్యులు, వైఖానస కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్‌ఐని నియమించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త**

నియోజకవర్గకేంద్రమైన హుజూర్‌నగర్ పట్టణానికి నూతనంగా ఎస్‌ఐని నియమించాలని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ కోరారు. శని

వారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ పాత తాలుకాగా ఉన్న హుజూర్‌నగర్ మండల పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌ఐ లేకపోవడంతో లా అండ్

ఆర్డర్‌తోపాటు వివిధ కేసుల విషయంలో



ప్రజలు, బాధితులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఇటీవల పోలీస్ బదిలీల్లో భాగంగా హుజూర్‌నగర్ ఎస్‌ఐ గా పనిచేసిన జి.ముత్తయ్యను నాగార్జునసాగర్‌కు ట్రాన్స్‌ఫర్ చేయగా అప్పటినుంచి పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌ఐ లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. హుజూర్‌నగర్‌లో ఘనంగా జరిగే గంగమ్మ, ముత్యాలమ్మల జాతర్లతోపాటు అనంతరం గణేష్ చవితి ఉత్సవాలు నిర్వహించే అవకాశం ఉంద ని వెంటనే రాష్ట్ర, జిల్లా పోలీస్ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ఎస్‌ఐని నియమించాలని కోరారు.




## రాఖీ కడుతున్న అక్క చెల్లెలు

**నేరేడుచర్ల ఆగస్టు 9 ప్రభాతవార్త**



నేరేడుచర్ల పట్టణము మండలంలో రాఖీ పౌర్ణమి ని శనివారం అత్యంత ప్రేమ అనురాగాలతో సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు. అన్న. తమ్ముడికి అక్క. చెల్లెలు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి ఆప్యాయత ఆత్మీయతతో రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఆశీర్వదించి. ఆశీర్వాదాలు పొంది కానుకలు స్వీకరించి రక్షాబంధనాన్ని జరుపుకున్నారు. ఆయా గృహాలకు ఆడపడుచులు. బంధువుల రాకతో గృహాలన్నీ సందడిగా కనిపించింది. మిఠాయిల దుకాణాలు. రాఖీలు విక్రయించే దుకాణాలు ఆర్ టి సి బస్సులు రద్దీగా ఉన్నాయి. వీధులు రహదారులు కోలాహలంగా కనిపించాయి. రాఖీ పౌర్ణమి తో పండగ వాతావరణం నెలకొంది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి చిహ్నమైన రాఖీ పౌర్ణమి రోజు రక్షాబంధనం చేసుకొని అనుబంధాన్ని మరింత పెంపొందించుకున్నారు

## చిన్నారుల తో రాఖీ కట్టిహెల్మెట్లు కానుక

**నేరేడుచర్ల ఆగస్టు 9 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లో శనివారం చిన్నారుల తో వాహన దారులకు రాఖీ కట్టి చేతికి గులాబీ అందించి హెల్మెట్ కానుకగా అందించారు. ఈ సందర్భంగా బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ తల. హృదయానికి బహుమతి రాఖీ అని భారతదేశంలో ప్రతిరోజూ 400 మందికి పైగా వాహన చోదకులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని, రోడ్డు భద్రతను ప్రోత్సహించడానికి రాఖీ సంప్రదాయాన్ని తిరిగి వ్రాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. మన సోదరుల భద్రత కోసం చేతులు కలుపుదాం అని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో ఒంటెద్దు పిచ్చిరెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జీలకర్ర రామస్వామ, రాం సైదుల, షేక్ ఇంతియాజ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను, షేక్ నాగుల్ మీరా, సామజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున, జింకల భాస్కర్, సారెడ్డి సుబ్బారెడ్డి, కనుకు జోసెఫ్, రాపోలు ఫిలిప్ అభిగయెల్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**నేరేడుచర్ల ఆగస్టు 9 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోనిశ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమవార్షికోత్సావాన్ని శనివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, వేద పండితులు వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు హోమాలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,కొణతం చిన్న సీతారాం రెడ్డి,కట్ట గణేష్ రెడ్డి, మన్యం దుర్గారావు,యారవ సురేష్, దొంతి రెడ్డివెంకట రమణారెడ్డి, దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, చింత కుంట్ల పూర్ణచంద్రారెడ్డి , పేరబోయిన వీరయ్య, లక్ష్మారెడ్డి , చిన్న పల్లి శ్రీనివాస్ ,చిట్యాల శ్రీనివాస్ , యడవల్లి సత్యనారాయణ రెడ్డి, పొనుగోటి జంగయ్య, పోనుగోటి శ్రీనివాసరావు, సప్పిడి నాగిరెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి కసిరెడ్డి రాంరెడ్డి ఖమ్మం సీతారాం రెడ్డి, కనకా రెడ్డి, వీరారెడ్డి, షావయ్య ,శివశరణ్ రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలోని ఈత చెట్లను తొలగించి వెంచర్ కు బాట..

*రాజాపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలో సుమారు ఐదు సంవత్సరాల క్రితం నాటిన ఈత చెట్లను తొలగించి వెంచర్ కు బాట వేసుకున్న విషయంపై నిరక్ష ్యం వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, ఎంపిఓలపై పలువురు విమర్శిస్తున్నారు. గత నెల 19వ, తేదీన రఘునాథపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ విషయంపై ఫిర్యాదును గ్రామపంచాయతీ కార్యదర్శికి, ఇతర అధికారులకు కూడా తెలిపినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు అసంతృప్తి వ్యక్తం అవుతున్నాయి. సుమారు ఐదు సంవత్సరాల క్రితం దాదాపు 500 మొక్కలను



ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాగు పై ఉన్న బ్రిడ్జ్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నాటారు. పక్కన గల వెంచర్ లోకి పదిహేను ఫీట్లకు పైగా బాటను వేశారు. ఈ క్రమంలో వాగులోకి వచ్చే నీటి కాలువ లో పైపులు వేసి బీటీ రోడ్డు నుండి వెంచర్ కు బాట వేసుకున్నారు. అందుకోసం అడ్డుగా ఉన్న ఈత చెట్లను పూర్తిగా తొలగించారు. దాదాపు ఎకరంకు పైగా ఉన్న స్థలంలోని ఈత చెట్లను తొలగించి ప్రభుత్వ స్థలంలో బాటలు వేసుకున్నారు. ఈ విషయం పై గ్రామస్తులు, గౌడ సంఘం వారు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా దారుణాన్ని చూసిన గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, ఎంపిఓ లు పట్టించుకోకపోవడం పట్ల అనుమానం వ్యక్తం అవుతుంది.. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి, ఎం పి ఓ, ఎంపీడీవోల ను వివరణ కోరగా విషయాన్ని దాటవేస్తున్నారు. ఈత చెట్లను తొలగించిన వెంచర్ యజమానులపై, ఇప్పటివరకు స్పందించి చర్యలు తీసుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాజపేట మండలం వాసులు కలెక్టర్ ను కోరుతున్నారు.

## నరేష్ కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

*రాజాపేట ఆగస్టు 9 ప్రభాతవార్త*



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు, మీడియా ఇంచార్జి, ఇంజ ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ కు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాఖి కట్టారు. రాఖి కట్టిన సందర్భంగా రాజపేట మండలంలో చేనేత మగ్గంపై నేసిన చీరను మంత్రి సీతక్కకు బహుకరించి ఆశీర్వాదం పొందిన ఇంజనీరేష్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అరుంధతి శృతి లు ఇంజ నరేష్ కు రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంజ కరుణాకర్, ఇంజ చింటూ తదితరులున్నారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

*తుర్కపల్లి ,ఆగస్టు 9 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా చెల్లెళ్లు అన్నలకు,అక్కలు తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రతి సంవత్సరం లాగానే పండుగను ఘనంగా సుఖ సంతోషాలతో జరుపుకున్నారు

## బియ్యం అందజేత



*తుర్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పులిగిళ్ల రాములు ఇటీవల అనారోగ్యంలో మృతిచెందగా వారి కుటుంభ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో మృతిని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 కిలోల బియ్యాన్ని శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేడిపల్లి ఆగభూషి,మండల పార్టీ యూత్ ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి , పులిగిల్ల రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా యజ్ఞోపవేతధారణ కార్యక్రమం



*ఆలేరు ఆగస్టు 9 ప్రభాతవార్తా*

పౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిపే గాయిత్రి హోమము అనంతరం యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం ఆలేరు పట్టణం లోని శ్రీ భక్త మార్కండేయ ఆలయం లో ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ. పట్టణ ప్రజలకు అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి రాఖీ పౌర్ణమి రోజున పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో గాయత్రి హోమము, గాయత్రి జంధ్య ధారణ కార్యక్రమం ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశం మన సంస్కృతి, సంప్రదాయాలను మరియు ఆచార వ్యవహారాలను భవిష్యత్తు తరాలకు అందించటమే అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతకింది ప్రకాష్, చింతకింది మురళి, బేతి రాములు, బింగి నరసింహులు, బడుగు జహంగీర్, ఆడెపు బాలస్వామి, రేగోటి వెంకటేష్, చింతకింది సత్యనారాయణ,బేతి శ్రీనివాస్,చింతకింది సిద్ధులు, చింతకింది వెంకటేష్,గుజ్జ వెంకటేష్, గుజ్జ అశోక్,చింతకింది రామానుజం, బేతి సత్యనారాయణ, బేతి వెంకటేష్, రేగోటి వెంకటేష్, రేగోటి ఉప్పలయ్య, గొట్టి పాముల నర్సింహులు, కటకం సత్యనారాయణ, చింతకింది వెంకులు,మంగళపల్లి వెంకటేష్,యకూబ్ స్వామి, బిర్రు చందు, చిట్టిమిళ్ల సిద్దులు బిర్రు సోమయ్య, చిట్టిమిళ్ల కృష్ణ తదితర పద్మశాలి కుల బంధవులు పాల్గొన్నారు

## పార్టీ కి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిది

*ఆలేరు ఆగస్టు 9 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని ఆలేరు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ అన్నారు. జాతీయ 65వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణం లో ఇందిరా కాంగ్రెస్ భవనంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో కలిగి ఉంటారని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ యూత్ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ, ఉట్కూరి సురేష్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ , కర్రే అజయ్, పర్రె రమేష్,, ఉపాధ్యక్షులు అందే అఖిల్, , అబ్బసాని బాలరాజ్, కొరుటూరి సతీష్ గండికోట సంతోష్, యట సాయి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## సోదరునికి రాఖి కట్టిన గొంగిడి

*యాదగిరిగుట్ట, ఆగస్టు 9 ప్రభాతవార్త*



ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం తన సోదరునికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. హైదరాబాద్ లోని తన నివాస గృహంలో సోదరునికి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఐలయ్య కి రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లు



*యాదగిరిగుట్ట, ఆగస్టు 9 ప్రభాతవార్త*

హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధికారిక నివాసంలో శనివారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి..ఆలేరు నియోజకవర్గం, ఇతర ప్రాంత అడబిడ్డలు, మహిళలు, అక్క చెల్లెల్లు బీర్ల అయిలయ్య కి రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అడబిడ్డలకు, అక్క చెల్లెళ్లకు చీరలను బహుమతి గా అందజేసి అన్న చెల్లెళ్ల అనుబంధాన్ని వ్యక్తం చేశారు. అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ,ఆలేరు నియజవర్గా అక్క చెల్లెళ్లకు ఆడబిడ్డలకు రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అక్క చెల్లెళ్లు ఆడబిడ్డలతో వచ్చిన ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష ్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని చెప్పారు. సోదరుడుగా, అన్నగా , తమ్ముడిగా వెన్నంటి ఉండి ఆలేరు అభివృద్ధిలో మహిళల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు, అక్క చెల్లెల ఆశీర్వాదం తనపై ఎప్పటికీ ఉండాలని కోరారు.

## పద్మశాలీల సామూహిక యజ్ఞోపవీతం



*రాజాపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కులస్తులందరూ శ్రావణ పౌర్ణమి సందర్భంగా శనివారం సామూహిక యజ్ఞోపవీత కార్యక్రమం నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి ఆలయంలో పద్మశాలి కులస్తులు ఒకే చోట కూర్చొని కొత్త జంధ్యాన్ని మంత్రాచారణల మధ్య ధరించుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పట్టణాల్లో జీవనం కొనసాగిస్తున్న రాజపేట పద్మశాలి కులస్తులు ఈ విశేష కార్యక్రమంలో పాల్గొనేందుకు యజ్ఞోపవీతం వేసుకునేందుకు తరలివచ్చారు. ఆనందంగా సంతోషంగా సాంప్రదాయంగా ఈ కార్యక్రమం కొనసాగింది. రాఖీ జంధ్యాల పౌర్ణమి పురస్కరించుకొని బేగంపేటలోని భక్త మార్కండేయ శివాలయం లో పద్మశాలీయులంతా గాయత్రి మంత్రం చదువుతూ సమిష్టి గాయత్రీ ధారణ కార్యక్రమం నిర్వహించారు. పంతులు నల్ల విష్ణు, భోగ హరినాథ్, పెంట గోపాల్, చిన్నం బాలస్వామి, భోగ శ్రీకాంత్, భోగ కమలాకర్, పెంట లక్షీ ్మనారాయణ, కాముని శ్రీరాములు, పెంట బాలస్వామి, పెంట భాను, చెడుదీపు గణేష్ తదితరులున్నారు.

## సూర్యాపేట వార్త

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి

*..సూర్యాపేట ఆగస్టు 09 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాటినుండి నేటి వరకు యూత్ కాంగ్రెస్ కు పార్టీ అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వాటిని ప్రజలకు వివరించడంలో విఫలము అమన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్ తో ఏర్పడిన 2014 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్టీ చేసిన కృషిని ప్రజలకు వివరించడంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ చొరవ చూపకపోవడంతోనే ఓటమి చెందామన్నారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి ప్రజాధనాన్ని దోచుకుందని ఆరోపించారు. గత పదేళ్ళలో బిఆర్ఎస్ పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నారో ప్రజలకు వివరించాలన్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన అభివృ!!ద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ తోనే రాజకీయాల్లో ఉన్నత స్థాయి పదవులను అలంకరించారని గుర్తు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ల సలహాలు, సూచనలతో క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ శక్తి వంచన లేకుండా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, అనంతుల యాదగిరి, నాయకులు నాగుల వాసు, శభరి, రుద్రంగి రవి, సాయి నేత, లింగస్వామి, సాజీత్ ఖాన్, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లేష్, రాంబాబు, బొజ్జ సంజయ్, ఉపేందర్, సుదీర్, వినయ్, మధు, నవీన్, సందీప్, లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ పండుగ

*..నూతనకల్.. ఆగస్టు 09 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు రక్షాబంధన్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అక్కా, చెల్లెల్లు, అన్నా తమ్ముళ్లకు రాఖీలను కట్టి మిఠాయిలు తినిపించి తమ ప్రేమానురాగాలను చాటి చెప్పారు.ఈ పండుగను పురస్కరించుకుని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కి తన సోదరి విజయలక్ష్మి ్మ రాఖీ కట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కి తన సోదరి లత రాఖీ కట్టారు.పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ తన సోదరునికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి అన్నా చెల్లెళ్ల అనురాగ బంధాన్ని తెలియజేశారు.మాజీ ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి లు మండల పోలీస్ స్టేషన్ లోని పోలీసు సోదరులందరికీ రాఖీలు కట్టి సోదర భావాన్ని పెంపొందింప చేశారఈ వేడుకలలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పెద్దలు, అక్క చెల్లెలు, అన్నదమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్బవదినోత్సవ వేడుకలు

*:నాగారం ఆగస్టు 9 ప్రభాత వార్త*



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో శనివారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎస్ కె వలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంతో మంది నాయకులు తయారు అయ్యారు అని అన్నారు.యువకు లు ఉత్సాహం తో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం బయ్యం వెంకన్న అనంతుల వెంకటయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ బద్రి సైద మంగదుడ్ల దశరథ నాగరాజు ఉపేందర్ బొట్టు సురేష్ గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధాలకు గుర్తుగా రక్షాబంధన్ వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 9 భారతవార్త:*

అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లల్లో కలిసిన బంధమే రక్త సంబంధం, ఎల్లలు లేని ప్రేమకు వెల కట్టలేని విలువకు ఇది ఓ చిహ్నం. రక్షాబంధన్ వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పవిత్రమైన ఈ రోజున అక్కచెల్లెళ్ళు తమ సోదరుల చేతికి రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు సోదరులు తమ అక్క చెల్లెళ్లకు బట్టలు పెట్టి విలువైన బహుమతులు ఇచ్చి వారి పట్ల తమ ప్రేమను చాటుకున్నారు.



## ఏ బి ఏ పి ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 09, ప్రభాతవార్త:*



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం పట్టణం లోని శ్రీ ప్రసాద్ ఉడిపి హోటల్ లో ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు నిమిత్తం సూర్యాపేట పట్టణానికి వలస వచ్చిన వారిలో కొంతమంది ని ఒక్కటిగా చేర్చి వారికి మహిళల చే రాఖి కట్టించి రక్షాబంధన్ కార్యక్రమాన్ని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్క చెల్లి అన్న తమ్ముల అనుబందానికి ప్రతీక అయినా రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించి దూర ప్రాంత లలో కుటుంబలకు దూరంగా ఉంటున్నా మాలాంటి వారిని చేరదీసి రాఖీలు కట్టించి తొబుట్టువులు లేరు అనే లోటు లేకుండా చేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా కమిటీ సభ్యులు రాఘవ శెట్టి, చిల్ప నాగభూషణం, రంగు స్వాతి, సుమిత్ర శెట్టి, సుకేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 09, ప్రభాతవార్త*

:జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత జన్మదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశము లతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మాండ్లపల్లి మనోహర్ గుప్త దంపతులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన వెండి గిన్నె, ప్లేట్లు, గ్లాసులు అమ్మవారికి సమర్పించారు. భక్తులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని వెన్నెల్లో పారాయనం, నామకరణ మహోత్సవం, పవలింపు సేవ కార్యక్రమాలు నిర్వహించి మూడు రోజులుగా జరుగుతున్న జన్మదిన వేడుకలను పరిసమాప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి శ్రీ సంతోషిమాత దేవాలయానికి ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*తిరుమలగిరి ఆగస్టు 9 ప్రభాతవార్త*




తిరుమలగిరి మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరవత్ జూమిలాల్,నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య,మాజి ఎంపీటీసీ దుప్పెల్లి అబ్బాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హాఫీజ్, రాపాక సోమేశ్, కాంగ్రెస్ పార్టీ తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడ్,ఈశ్వర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధక్షులు సజన్, కార్యదర్శి నరేష్, మండల ఉపాధ్యక్షులు యాకన్న, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులుగద్దల ఆనుదీప్,గణేష్ ముదిరాజ్,బోడ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సాయి కుమార్,నాగరాజు, శ్రీకాంత్, విజయ్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ కు రాఖీ కట్టిన మార్కెట్ చైర్మన్

*మోత్కూర్ ఆగస్టు 9 ప్రభాతవార్త*

అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతికైన రాఖీ పండుగ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు శనివారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతి కుటుంబంలో అక్కా చెల్లెలు ఉదయం నుండే అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పురవీధుల గుండా జన సందోహంతో రాఖీలు స్వీట్లు అమ్మకాలు విరివిగా జరిగాయి. అత్తవారింటి నుండి వచ్చిన అక్కా చెల్లెలు ఇంట్లో ఉండే మహిళలు తమ సోదరి లకు అక్కాచెల్లెల అనుబంధానికి ప్రతీకైన రాఖీ పండుగను సంబరంగా జరుపుకున్నారు.



# ఘనంగా రక్షా బంధన వేడుకలు





చౌటుప్పల్, ఆగస్టు 09 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించఆరు. అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతి ఆడపడుచు తమ కుటుంబ సభ్యునిగా సోదరాబావంగా భావించి రక్షా బంధన్ వేడుకలను నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా పట్టణంలో రాఖీల విక్రయాలు సాగాయి, పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డు, తంగడపల్లి రోడ్డు, జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న సర్వీసు రోడ్లుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు తోపుడు బండ్లపై పెట్టుకున్న రాఖీలు, మిఠాయి బండ్ల వద్ద రద్దీ కొనసాగింది. ఇదిలా ఉండగా రాఖీ పౌర్ణమి సందర్భంగా వరుసగా సెలవులు రావడంతో రాజదానిలో ఉన్న ప్రజలు గ్రామాల బాట పట్టడంతో ఒక్క సారిగా జాతీయ రహదారిపై రద్దీ నెలకొంది. ట్రాఫిక్‌ను ఎప్పటికపునపడు క్రమబద్ధీకరించేందుకు పట్టణంలో ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, పోలీస్ ఇన్స్ పెక్టర్ మన్మదకుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# సామూహిక రక్షబంధన్ వేడుకలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9

అన్నదమ్ముల అక్కాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా నార్కెట్పల్లి పట్టణకేంద్రంలోని శ్రీ ప్రసన్నఅంజనేయ స్వామి దేవస్థానంలో రాఖీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు గుండేపూడి జానకి రామ శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సామూహిక రక్షాబంధన్ ను ఘనంగా నిర్వహించారు. కేవలం సోదర వరుస వారే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ ఒకరికొకరు రక్షణగా ఉండాలని అందుకు



రక్షబంధన పర్వదినం రోజున సామూహిక రక్షబంధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. సుమారు 400 మంది భక్తులకు రక్షాబంధన్ గావించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి సభ్యులు పసునూరి శ్రీనివాస్, పసునూరి దయాకర్, పసునూరి రమేశ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, జెరిపోతుల భరత్, అలుగుబెల్లి మధుసుధన్ రెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల లింగయ్య, తడకమళ్ళ శ్రీనివాస్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, పసునూరి రవీందర్, మంచికంటి శ్రీనివాస్, నల్లగొండ సత్యనారాయణ, జోన్నగడ్డ రాజశేఖర్ రెడ్డి, ఖమ్మంపాటి రాములు, జిల్లా కిషోర్, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయన్నకు ఘన నివాళులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో పండుగ సాయన్న జయంతి సందర్భంగా ముదిరాజ్ కులస్థుల ఆధకవర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ ప్రధాన కూడలిలో ముదిరాజ్ కులస్తులు అందరూ దాదాపు 80 మంది సభ్యులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన ఆశయాలు గుర్తుచేసుకొని సాధించాలని అందరూకలిసికట్టుగా ఉండాలని కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

## సోదరభావం వెల్లివిరిసిన వేళ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9

సోదరసోదరీమణుల ఆత్మీయతను తెలిపే అనుబంధం రక్షాబంధన పర్వదినమును మండలమంతటా శనివారం ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. నియోజకవర్గ ప్రజలను ముఖ్యంగా మహిళలను తమ సొంత సోదరునిలా ఆదరిస్తూ అనునిత్యం వారి అభ్యున్నతికి తోడ్పడుతున్న నకిరేకల్ శాసన సభ్యులు వేముల వరేశంకు కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకురాలు జాలు మంజుల సైదులు ఆయన నివాసంలో కలుసుకుని ఆత్మీయతకు చిహ్నామైన రాఖీని కట్టి తమ సోదరప్రేమను చాటుకున్నారు. అందరి అభివృద్ధే లక్ష్యంగా తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కాషమ్మ మృతి పట్ల సంతాపం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి నర్సింహ, అంజయ్యల తల్లి చిరుమర్తి కాషమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఆమె మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపిటిసి బొడిగె నరసింహ , యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు గుత్తా నర్సిరెడ్డి, మేడి గోపాల్, బొడిగె యాదయ్య, మంద లింగయ్య, చిరుమర్తి నరసింహ, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి ధర్మారెడ్డి, జమాన్ల రుద్రారెడ్డి, చిరుమర్తి అశోక్, బొడిగె స్వామి, చిరుమర్తి యాదయ్య, కుక్కల వెంకన్న, చిరుమర్తి వెంకన్న, చిరుమర్తి చంద్రశేఖర్, చిరుమర్తి సైదులు, చిరుమర్తి రమేష్ చాడ రాజు రెడ్డి, సోమనబోయిన స్వామి, సోమన బోయిన నాగరాజు, సోమనబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

## సోదరీమణులకు రక్షగా ఉంటా

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9

పదవులతో సంబంధంల లేకుండా నియోజకవర్గ ఆడపడుచులకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. శనివారం రక్షాబంధన పండుగ సందర్భంగా ఆయన నివాసంలో తన సోదరితో రాఖీ కట్టించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు.




## ఈదులవాగు బ్రిడ్జిని తక్షణం పూర్తి చేయాలి



చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం నేలపట్ల-వర్కట్‌పల్లి గ్రామాల మధ్య గల ఈదుల వాగును తక్షణం పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహాంగీర్ డిమాండ్ చేశారు. శనివారం ఈదుల వాగును సందర్శించారు. ఇటీవల వాగులో వరద ఉదృతికి కారు కొట్టుకపోయిన విషయం విధితమే. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ఈదుల వాగు అసంపూర్తిగా మిగిలిపోవడంతో అనేక ప్రమాదాలకు గురయ్యారని, ఈ రోడ్డు గుండా నిత్యం స్కూల్ బస్సులు, ప్రయాణికులు, రైతులు రాకపోకలు సాగిస్తున్నారని, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, తడక మోహన్, బక్కయ్య, సంజీవ, బత్తుల శంకర్, బుట్టి క్రిష్ణ, గుర్రం కృష్ణ, ఇట్టగోని మల్లేశం, భాను, నవీన్ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా మద్దెలమ్మ బోనాల మహోత్సవాలు

చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవాలయంలో బోనాల మహోత్సవ వేడుకలను శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు.



ఆలయ శాశ్వత అధ్యక్షులు గోశిక స్వామి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో గ్రామ దేవతలైన బొడ్రాయి వద్ద నుంచి ఊరేగింపు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొట్టమొదటి సారిగా జోగిని సుధా స్వామి చేత రంగం(భవిష్యవాణి)చెప్పించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రం నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య, కోశాధికారి పిల్లమర్రి యాదగిరి, వనం రాజు, చిక్క నరహరి, ఆనంద్; రవికుమార్, గోశిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకర్, యాదగిరి, కోడి వనిత నర్సింహ, వనం జయశ్రీ ధనుంజయ్య, గుర్రం పద్మశ్రీ దేవికుమార్, బడుగు పావని జయప్రకాష్, బడుగు శ్రీరాములు, గోశిక కరుణాకర్, గోశిక అంజయ్య, గోశిక రవి తదితరులున్నారు.

## ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను రైతాంగం సద్వినియోగపరచుకోవాలి

*భువనగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త :*

ప్రస్తుతము కురుస్తున్న వర్షాలతో పత్తి,కంది, పెసర, మొక్కజొన్న , వరి పంటలకు మేలు చేకూరుతుందని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ తెలిపారు. నిన్న కురిసిన వర్షానికి యాదాద్రి భువ న గిరి జిల్లాలో సగటు వర్షపాతం అధికంగా ఉన్న ట్టుగ ణాంక ాలుతెలియజేస్తున్నాయి. జిల్లాలో ఈ వర్షాకాలంలో సాధారణ వర్షపాతం 268 మి.మీకు గాను 353.7 మి.మీ నమోదవడంతో 32 శాతం అధిక వ్నర్ష పడిందని,జిల్లాలోని 18 మండలాల్లో, 7 మండలాల్లో అధిక వర్షపాతం, 2 మండలాల్లో అత్యధిక వర్షపాతం,8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదయిందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వరి రైతుల్లో ఉత్సాహాన్ని నింపాయని,.జిల్లాలోని పలు మండలాల్లో దుక్కి దున్నడం , నాట్లు వేయడం ఊపందుకుందన్నారు. సమయానికి నాటిన రైతులు పిలక,దుబ్బు చేసే దశలో ఉన్న వరిలో పైపాటుగా ఎకరానికి 50 కిలోల యూరియా వేసుకున్నట్లయితే అధిక పిలకలు రావడానికి ఆస్కారం ఉందన్నారు. కొన్ని గ్రామాల్లో వర్షాలు ఆలస్యంగా రావడం వల్ల లేదా సల్పంగా నమోదవడం వల్ల, నారు ముదిరిందని రైతులు వాపోతున్నారన్నారు. ముదురు నారు సమస్య ఉన్నట్లయితే నాట్లు దగ్గర దగ్గర వేయాలని,కుదురుకు ఎక్కువ మొక్కలు నాటాలని , ఎరువులను మూడు దఫాలుగా కాక రెండు దఫాల్లోనే వేసుకోవాలని రైతులను ఆయన కోరారు .నాటిన వెంటనే 75 శాతం ఎరువులు, లేత పొట్ట దశలో మిగిలిన 25 శాతం ఎరువులను వేసుకోవాలన్నారు. కురుస్తున్న వర్షాల వల్ల రైతులు అంతర కృషి చేయడానికి తద్వారా ఎరువులు వేయడానికి వీలు కలిగిందన్నారు.పత్తి విత్తిన 20,40,60 , 80 రోజులప్పుడు 25 కిలోల యూరియాను 10 కిలోల పొటాష్ తో కలిపి వేయాలన్నారు. మోకాలెత్తు , పూత దశలో ఉన్న మొక్కజొన్నకు ఎరువులు వేయడానికి ప్రస్తుత వర్షాలు అనుకూలమన్నారు. మోకాలెత్తున్న మొక్కజొన్నలో ఎకరానికి 50 కిలోల యూరియా, పూత దశలో ఉన్న మొక్కజొన్నలో 50 కిలోల యూరియాతో పాటు 20 కిలోల పోటాష్ ను వేయాలన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం, ప్రస్తుతము కురుస్తున్న వర్షాలు వివిధ దశల్లో ఉన్న పంటల్లో ఎదుగుదలకు దోహదపడుతుందని, పంట నష్టం జిల్లాలోని ఏ మండలంలో కూడా నమోదు కాలేదన్నారు.

## ఘనంగా నూలు పున్నమి వేడుకలు.

*తిరుమలగిరి ఆగస్టు 9 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని మాలిపురం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ వేణు గోపాలస్వామి వారి దేవాలయం లో వేద పండితులు మాధవాచార్యులు ఆధ్వర్యంలో నూలు పున్నమి (రాఖి పౌర్ణమి) వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేకువజామునే గణపతి పూజ , పుణ్యావాహచనం,మార్కండేయ హోమం నిర్వహించి అనంతరం వచ్చిన పద్మశాలి కుల సభ్యులుతో మూకుమ్మడి యజ్ఞోపవీతధారణ(జంధ్యాలు వేసుకొనుట) కార్యక్రమం భక్తిశ్రద్ధలతో గావించారు. ఈ కార్యక్రమం లో మాలిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు మద్దూరి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి వంగరి సోమయ్య, ఉపాధ్యక్షులు వంగరి సూర్యనారాయణ, కోశాధికారి అమృతం రాజు,కార్యదర్శి వంగరి ఉపేందర్, కార్యవర్గ సభ్యులు వంగరి వెంకన్న, ఎనగందుల రవి, మంచే అంబాదాస్,గౌరవ సలహాదారులు వంగరి సత్తయ్య,కుల సభ్యులు వంగరి బ్రహ్మం, వంగరి సోమకృష్ణ,వెంగలి మదు,మద్దూరి శేఖర్,వంగరి సిద్దయ్య, మద్దూరు సోమయ్య,మంచే యాదగిరి, మద్దూరి ఉప్పలయ్య, మద్దూరి కృష్ణమూర్తి, వంగరి రవి, మద్దూరి అంతయ్య, మద్దూరి ఉమేష్, మద్దూరి రాము, వంగరి పెద్ద సోమయ్య, దుస్స సోమయ్య, దుస్స సత్యనారాయణ, దుస్స రామ్మూర్తి, వీరబత్తిని మురళి,వంగరి యాదగిరి, వంగరి ఉమేష్, దుస్స వేణుగోపాల్, గుండు కిరణ్, మద్దూరి వెంకన్న, వంగరి శ్రీనివాస్ వంగరి కిషన్ అమృతం శ్యాం, వంగరి కోటయ్య, కోట సిద్ధిరాములు, దుస్స వెంకట్, ఎనగందుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా దరఖాస్తులకు ఆహ్వానం

*గంగారంఆగస్టు09 ప్రభాతవార్త:*

అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి కైనా పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని,ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు .రైతు బీమా లో నామిని పేరు మరియు ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం ఉందని 12082025వ తేదీ వరకు మాత్రమే. చివరి అవకాశం ఉందని సంప్రదించాలని ఆయన అన్నారు

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

*అడ్డగూడూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:*

ఆగస్టు 5, 2025 లోపు డిజిటల్ సంతకంతో కొత్తగా భూమి పాస్ బుక్ పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో పాండురంగా శనివారం చారి కోరారు. 18 నుండి 59 ఏళ్ల రైతులు రైతు బీమా దరఖాస్తు ఫారంతో పాటు, భూమి పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జతపరిచి ఈనెల 13 వరకు వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలన్నారు. ఇంతకుముందుకు రైతు బీమా దరఖాస్తు చేసుకున్న వారు ఆధార్ కార్డు, నామిని వివరాల్లో ఏదైనా మార్పిడి ఉంటే ఆగస్టు 11 లోపు సంబంధిత డాక్యుమెంట్లతో సంప్రదించాలని కోరారు.

## బీఆర్ఎస్ మండలాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

*అడ్డగూడూరు, ఆగస్టు 09 ప్రభాతవార్త*



:అడ్డగూడూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, నాయకులు పూలపల్లి జనార్దన్ రెడ్డి, బాబు మహాజన్, మేకల జగన్, గజ్జెల్లి రవి, గుడేపు పరమేష్, మందుల కిరణ్, గుడెపు నరేష్, పయ్యావుల రమేష్, పోలెలపాక అబ్బులు, అయోధ్య దర్శనాల మహేందర్, మందుల మహేష్, నవీన్ లింగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9*



మండలంలోని యల్లారెడ్డిగూడెం ఇందిరా నగర్ కాలనికి చెందిన పట్ల ఎల్లయ్య (చెరువుగట్టు వీఆర్ఏ ) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన మృతు దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ కొండూరు శంకర్ గౌడ్ , గ్రామ బిఆర్ఎస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.

## మాజీ ఎంపీటీసీ సంగిశెట్టి సుశీల మృతికి సంతాపం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9*



సిపిఐ పార్టీకి చెందిన పల్లెపాడు మాజీ ఎంపీటీసీ సంగిశెట్టి సుశీల వయసు 80 సంవత్సరాలు శనివారం అకాల మరణం చెందారు.ఆమె మృతి చెందడం పట్ల తెలంగాణప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. వారి మృతి కమ్యూనిస్టు పార్టీకి లోటులాంటిదని ఆయన పేర్కొన్నారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, వెంపటి శ్రీనివాస్, ఆలకుంట్ల నరసింహ, పుల్లసానీ అనంతరెడ్డి, వనం వాసుదేవ్ తీగల పిచ్చిరెడ్డి ,తీగల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

*భువనగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగనుజిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్ల సోదరులకు రాఖీలు కట్టిఆశీర్వదించారు. పండుగ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులుప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచేఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నదమ్ములకురాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రాఖీ, ఇతర దుకాణాలుఅమ్మకాలతో రద్దీగా మారాయి, పలు పార్టీలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతో పాటు పలు పట్టణాల్లో పలువురికి రాఖీలు కట్టి వేడుకలునిర్వహించుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటుభువనగిరి ,ఆలేరు ,తుంగతుర్తి, మునుగోడు ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,బీర్ల ఐలయ్య ,మందుల సామెల్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ లకు కుటుంబ సభ్యులతో పాటు ఇతర మహిళా ప్రజాప్రతినిధులు , పార్టీ అనుబంధ సంఘాలకు చెందిన మహిళాలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కు రాఖీ కట్టిన మార్కెట్ చైర్మన్

*తిరుమలగిరి ఆగస్టు 9 ప్రభాతవార్త*



రాఖీ పౌర్ణమి సందర్భంగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మన ప్రియతమ నాయకులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కు రాఖీ కట్టి వారి నుండి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సోదర భావాన్ని పెంపొందించే రాఖి పౌర్ణమి సందర్భంగా అన్నలాంటి స్థానిక ఎమ్మెల్యే కు రాఖీ కట్టానని మార్కెట్ చైర్మన్ చామంతి తెలిపారు. ఎమ్మెల్యే కు రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్మన్తిరుమలగిరి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు గారు శనివారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామేలు గారికి రాఖీ కట్టారు అనంతరం సోదర భావాన్ని తెలియజేశారు వారి వెంట తదితరులు పాల్గొన్నారు

## మృతురాలికి నివాళులు అర్పించిన చిరుమర్తి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9*

మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన చిరమర్తి కాశమ్మ అకాల మరణం చెందారు.శనివారం మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆమె మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట స్థానిక నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో మాసకళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9*

మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో పౌర్ణమి తిధిని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల మాసకళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.అర్చకుల కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ ఆధ్యాత్మిక ప్రపంచంలో విహలక్ష్మి,వేణుగోపాల్ అరుణ, లక్ష్మణ్ వీణ , బక్కయ్య వరలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

# కోదాడకు జవహర్ నవోదయ విద్యాలయం

...కోదాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త :



పట్టణంలోని కేఆర్ఆర్ డిగ్రీ కాలేజీ సమీపంలో 19.12 ఎకరాల స్థలంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాల మంజూరి అయినట్లు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన జీవోను శనివారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ. శాశ్వత స్థలం నిర్మాణానికి 50 కోట్లు. నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ప్రధాన కార్యాలయం టెండర్లు ఖరారు చేసినట్లు తెలిపారు. నిర్మాణం త్వరలో ప్రారంభమై రెండేళ్లలో పూర్తవుతుందని, జిల్లా కలెక్టర్ జెఎన్వి ఛైర్మన్ గా వ్యవహరిస్తారనీ పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్ర పాఠశాలల వ్యవస్థ, దీనిని 1986 సంవత్సరంలో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ స్థాపించారు. ఇది గ్రామీణ జనాభాకు 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉచిత నివాస విద్యను అందించే కేంద్ర ప్రభుత్వ ఆధారిత విద్యా సంస్థ. పూర్తిగా నివాస సంస్థ అయిన ఈ పాఠశాల జిల్లాలోని ప్రతిభావంతులైన పిల్లలకు ఉచిత, నాణ్యమైన ఆంగ్ల మాధ్యమం సిబిఎస్ఇ నమూనా విద్యను అందిస్తుందనీ పేర్కొన్నారు. విద్యార్థులందరికీ ఉచిత బస, వసతి, నాణ్యమైన విద్య లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అన్ని పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు, పాఠశాల సంచులు, నాలుగు జతల పాఠశాల యూనిఫాంలు, బూట్లు, చెప్పులు మరియు ఇతర రోజువారీ వినియోగ స్థిర వస్తువులను ఉచితంగా అందిస్తుంది. పాఠశాల సీబీఎస్ఈ సిలబస్ ను అనుసరిస్తుంది. రెసిడెన్షియల్ జెఎన్వి పూర్తిగా నివాస పాఠశాల, విద్యార్థులు సిబ్బంది ఇద్దరూ క్యాంపస్లో నివసించే వీలుంటుంది అని తెలిపారు. పాఠశాల రోజు ఉదయం 7:40 నుండి 1:40 వరకు నడుస్తుంది, ఉదయం అసెంబ్లీ ఉదయం 7:15 గంటలకు ప్రారంభమవుతుంది. రెమిడియల్ కాలాలు మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 4:30 వరకు జరుగుతాయి. పర్యవేక్షి ంచబడిన అధ్యయనం 6:30 శిలీ నుండి 8:00 శిలీ వరకు జరుగుతుంది. జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ (జెఎన్విఎస్టి) నుండి మెరిట్ ఆధారంగా మాత్రమే జెఎన్విలో ప్రవేశాలు ఉంటాయి. జవహర్ నవోదయ విద్యాలయాలు ప్రధానంగా భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన పిల్లల కోసం నివాస పాఠశాలల వ్యవస్థ. వీటిని మానవ వనరుల మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం క్రింద స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన నవోదయ విద్యాలయ సమితి, న్యూ ఢిల్లీ నిర్వహిస్తుందనీ పేర్కొన్నారు.

## ఐక్యత సోదర భావాలకు ప్రతీక రక్షాబంధన్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9



విద్యార్థులలో సోదర భావము, స్నేహభావము, ఐక్యత భావము, జాతీయభావం పెంపొందించడం కోసం క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆర్గనైజర్ ఆదిమల్ల మణి రాజు ఆధ్వర్యంలో శనివారం ఏపీ లింగోటం గ్రామంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పనస వెంకటయ్య మాట్లాడుతూ తమ గ్రామంలోని విద్యార్థులలో క్రమశిక్షణ పట్టుదల స్నేహభావం పెంపొందించడానికి పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమం చేపట్టిన మణి రాజు సార్‌ని అభినందిస్తున్నామని అన్నారు. గ్రామంలోని విద్యార్థులు యువకులు అందరూ ఐక్యత భావంతో అన్నదమ్ముల వలె మెలగాలని కోరినారు. ఒక చెల్లికి అన్న ఎంత భరోసానో అదే మాదిరిగా మనందరికీ ఒక చెట్టు అన్ని తానై ఉన్న సందర్భంగా చెట్లను ప్రతి ఒక్కరూ రక్షించాలని ఉద్దేశంతో చెట్లకు రాఖీ కట్టి పర్యావరణం పట్ల వారి యొక్క బాధ్యత తెలియజేశారు. పర్యావరణ ప్రేమికురాలు ఓరుగంటి భవ్య చెట్టుకు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కొరవి శంకర్, వస్తుపుల చంద్రయ్య , గట్టిగుండ్ల స్వామి, గడ్డం శివ, శివకుమార్, స్వామి ,పవన్ ,విష్ణు సత్య రాజు , వరుసు.సత్తయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంధ్యాల పౌర్ణమి వేడుకలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9

శ్రావణ పౌర్ణమి శుభమైన రోజులు అనాదికాలం నుండి జంధ్యాల పౌర్ణమిగా జరుపుకుంటున్న ఉన్నతమైన భారత సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ మండలంలోని అమ్మనబోలు గ్రామంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగాభవాని సన్నిధానంలో శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులతో గ్రామ పద్మశాలీలు శ్రావణ పూర్ణిమ సందర్భంగా జంజాలు మార్చుకోవడం మరియు రాఖీ పౌర్ణమి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్థులు అర్చకులు పాల్గొన్నారు.



## స్వామి వారి మహాఅన్నప్రసాదము

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి సన్నిధిలో స్వామివారి మహా అన్న ప్రసాదం కార్యక్రమం ప్రతినెల పౌర్ణమి అమావాస్య రోజులను పురస్కరించుకొని నెలకు రెండు రోజులు మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం పౌర్ణమి రోజును పురస్కరించుకొని స్వామివారి మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. దాతలు గడగోజు యాదమ్మ శంకరయ్య, వారి కుటుంబ సభ్యులు స్వామివారి మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు ఉత్తర పల్లి అనంత చార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నార్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ పాల్గొని ప్రారంభించారు. స్వామివారి మహా అన్నప్రసాదం కార్యనిర్వాకులు గడగోజు సత్యనారాయణ చారి, భక్తులు స్వామివారి నిత్య సేవకులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లయకారుని మాసకళ్యాణం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్ల మాసకళ్యాణోత్సవాన్ని ఆగమశాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్ధలతో స్వామి వారి మహామండపంలో నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించి తమ మొక్కులు తర్చుకున్నారు. ఆలయంలో ప్రతి పౌర్ణమికి మాస కళ్యాణోత్సవం, అమావాస్యకు ప్రత్యేక పూజలు, జాతర నిర్వహించడం ఆలయ ప్రత్యేకత. ఆయా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న వారికి మానసిక ప్రశాంతత, ఆరోగ్యం కలుగుతాయని, కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మికం



## భక్తి శ్రద్ధలతో మాసకళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9




మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో పౌర్ణమి తిథిని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల మాసకళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకుల కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ ఆధ్యాత్మిక ప్రపంచంలో విహరింపజేశారు. మాస కళ్యాణము కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి

రాజేశ్వరి దేవి, కార్యనిర్వహణాధికారి చిట్టేడి వెంకటరెడ్డి, భక్తులు సూదిరెడ్డి సతీష్ రెడ్డి ఆద్యశ్రీ, సూదిరెడ్డి చల్మారెడ్డి సుజాత , వెంకన్న వెంకటమ్మ, రమేష్ శ్రీలక్ష్మి, లక్ష్మయ్య సత్తమ్మ, వెంకటేశం మనెమ్మ, శంకర్ రెడ్డి లక్ష్మి, వేణుగోపాల్ అరుణ, లక్ష్మణ్ వీణ , బక్కయ్య వరలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 9



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఇటీవలి గురిజ అశోక్ స్వామి నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి కాళీ మాత ఆలయంలో గురిజఅశోక్ స్వామి, ఆలయ అర్చకులు ఉత్తర పల్లి నరసింహచార్యులు, మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చన ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలు, అష్టోత్తర శతనామావళి పూజ, కుంకుమ అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళ భక్తులకు పట్టు చీరలు పసుపు కుంకుమ వాయనాలు అందించారు.